ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం * * TELEPHONE : 4343

మీ కుటుంబంలోని అందరికీ కావలసిన అన్నిరకముల వస్త్రములకు.....

మెహెర్ క్లాత్ షాపు
ఏలూరురోడ్ విజయవాడ-2.
ఫోన్ 4134 కి 5948

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 283 విజయవాడ, ఏప్రిల్ 16, 1969 బుధవారం 6 పేజీలు 12 పైసలు

12/296

రెండు గేదలు పోయినవి

1. మాకి గేదె పెద్దది. కనకలోక. రింగు కొమ్ము, కొద్దిగా కొమ్ములు కోయబడినవి. పొడుగు ఊరియుండును.

2. తొలుసూరిపట్ట. కి మూసములు నూడేది. కంగ్రతి హాలిపట్ట. ఈ రెండును కలిని మూడువేల రూపాయల కిమ్మను. గురువారము రాత్రిపూట ఈ రెండిని పొలములో కట్టివేసివున్నప్పుడు ఎవ్వరో తోలుకొని వెళ్ళిపోయినారు. ఆచూకి తెలిపినవారికి 116 రూపాయలు బహుమతి ఇవ్వబడును.

ఇట్లు
సూరపనేని కరంచంద్,
లో అపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్,
చాటపర్రు, కృష్ణాజిల్లా.

జంట నగరాలలో హర్తాళ్ : మంత్రికి రాళ్ళ దెబ్బలు

ప్రత్యేక తెలంగాణా ఆందోళన సందర్భంలో రాజధానిలో వ్యాపార సంస్థల బంద్

ఎన్. జి. ఓ.ల, ఉపాధ్యాయుల సమ్మె, రెండుచోట్ల బాష్పవాయు ప్రయోగం

విద్యార్థులతో సహా కొన్నివందలమంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 15—

ప్రత్యేక తెలంగాణా ఆందోళన సందర్భంలో తెలంగాణా ప్రజా సమితి విజ్ఞప్తిని అనుసరించి నేడు జంటనగరాలలో హర్తాళ్ జరిగింది.

తెలంగాణా ఎన్.జి.ఓ.లు, ఉపాధ్యాయులు నేడు పూర్తిగా సమ్మె చేశారు. నగరంలోను, చుట్టుప్రక్కల గల పారిశ్రామిక సంస్థలలో నూటికి 90 పంతులు మూసివేశారు

ఆర్.టి.సి. బస్సులపై రాళ్ళు రువ్వడంలో రోడ్డు రవాణా సంస్థ వారు సిటీబస్సులను నిలిపివేశారు. హోటళ్ళు, దుకాణాలు, సినిమాహాల్స్ పూర్తిగా మూసివేశారు. నగరంలో రెండుచోట్ల పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి కారుపై ఆందోళనకారులు రాళ్ళు రువ్వడంతో ఆయనకు స్వల్పంగా గాయం తగిలింది.

పుట్టిపోలీ ప్రాంతంలో గుమికూడిన రెండు, మూడువేల మంది ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

బాష్పవాయువు ప్రయోగం

ఉస్మానియా మెడికల్ కాలేజి సమీపంలో నిషేధపుటుత్తర్వులను ఉల్లంఘించి ఊరేగింపు జరపడానికి యత్నించిన విద్యార్థులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఊరేగింపు జరిపవలదని పోలీసు అధికారులు చేసిన విజ్ఞప్తిని భాతరు చేయకుండా ఊరేగింపు జరపడానికి యత్నించగా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

నగరంలో నేడు వడగాలి వీస్తున్నప్పటికీ నగరంలో అన్ని ప్రాంతాలలోను తెలంగాణా ఆందోళన కారులు జట్టులు, జట్టులుగా తిరుగుతూ కానవస్తున్నారు.

ప్రయివేట్ కార్లపై దాడి

ఆందోళన కారులు జట్టులు, జట్టులుగా తిరుగుతూ పెక్కుచోట్ల ప్రయివేట్ కార్లు, స్కూటర్లు, తదితర వాహనాలపై రాళ్ళు రువ్వారు

ఇవాళ ఉదయం నామమాత్రంగానైనా బస్సులు నడిపిన ఆర్. టి. సి. పెక్కుచోట్ల బస్సులపై ఆందోళనకారులు రాళ్ళు రువ్వడంతో బస్సులను నిలిపివేశారు, దాదాపు 20 ఆర్. టి సి బస్సులపై ఆందోళనకారులు రాళ్ళు రువ్వారు.

హిందుస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారానికి కార్మికులను తీసుకొని వెడుతున్న ప్రయివేట్ బస్సులపై కూడా ఆందోళన కారులు రాళ్ళురువ్వారు.

పెక్కుమంది ఆందోళనకారులను అరెస్టుచేసి లారీలో పోలీసులు కైత్రిమ్ స్టేషనుకు తీసుకొంటారుగా, వారు "జై తెలంగాణా" నినాదాలు చేస్తూ ఆ స్టేషన్ వరండాపై రాళ్ళు రువ్వారు.

మంత్రి శ్రీ నారాయణరెడ్డికి స్వల్పంగా గాయాలు

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేటిఉదయం ముఖ్యమంత్రి గృహానికి వెడుతుండగా, ఆయన కారుపై కొంతమంది ఆందోళనకారులు రాళ్ళురువ్వడంతో ఆయన ముఖానికి స్వల్పంగా గాయం తగిలింది.

అక్కడ నుంచి ఆయనను వెంటనే వ్యాయకాళ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు ఇంటికి తీసుకొనిపోగా డాక్టరుకట్టు గట్టారు.

భైరతాబాద్‌లో దాదాపు పందమంది ఆందోళనకారులు అకస్మాత్తుగా మంత్రి కారును చుట్టుముట్టి రాళ్ళువేశారు. ఆ కారు "విండ్ స్క్రీన్" ధ్వంసమైనది. ఒకరాయి మంత్రి ముక్కుదగ్గర తగలడంతో రక్తం కారింది.

మంత్రి కారుడ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి కారును వ్యాయకాళ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు ఇంటికి మళ్ళించారు. ఆ వెంటనే డాక్టర్ రమేష్ పాయి, డాక్టర్ చంద్రశేఖరరెడ్డి వచ్చి మంత్రికి చికిత్సచేశారు.

మంత్రి ముక్కుకు దెబ్బ తగిలినట్టు డాక్టర్లు అనుమానించారు. చికిత్స తర్వాత మంత్రికి "మార్ఫియా" ఇంజెక్షన్ ఇచ్చారు.

ఆ కారులో మిగిలినవారికి ఎవరికి గాయాలు తగలలేదు.

ఆర్.టి.సి బస్సులు, టాక్సీలపై రాళ్ళు

జంటనగరాలలోని వివిధ ప్రాంతాలలో నేటి ఉదయం తెలంగాణా ఆందోళనకారులు దాదాపు 12 ఆర్.టి.సి బస్సులపైన, కొన్ని టాక్సీలపైన రాళ్ళు రువ్వారు.

దాని ఫలితంగా సర్వీసు నుంచి ఆర్. టి. సి. బస్సులను నేటి ఉదయం 9.30 గంటలకు ఉపసంహరించుకున్నారు

12 ఆర్. టి. సి. బస్సులకు నష్టం

జంటనగరాలలో పలు ప్రాంతాలలో ప్రదర్శకులు రాళ్ళురువ్వగా మొత్తం 12 ఆర్. టి. సి. బస్సులకు నష్టం కలిగింది.

సికిందరాబాద్‌లో మున్సిపల్ ఆఫీసుపై ప్రదర్శకులదాడి

సికిందరాబాద్‌లో బంద్ జయప్రదంగా జరిగింది ఆందోళనకారులు స్థానిక మున్సిపల్ కార్యాలయంపై దాడిచేసి కొన్ని బల్బులను, ఫర్నిచరును ధ్వంసం చేశారు. ఈ సందర్భంలో పోలీసులు 20 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

ప్రభుత్వోద్యోగుల సమ్మె

తమ సర్వీసులకు చెందిన కొన్ని కోర్కెలను ప్రభుత్వం అమోదించాలని కోరుతూ ప్రభుత్వోద్యోగులలో తెలంగాణాకు చెందిన వారు కూడా సమ్మె చేస్తున్నారు.

(మిగతా 2 వ పేజీలో)



భీష్మునితో పోటీ

"తెలంగాణాకోసం ఎట్టి త్యాగానికైనా సంసిద్ధం కావాలి"

పార్లమెంటు సభ్యులకు, లెజిస్లేటర్లకు మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ విజ్ఞప్తి

రాష్ట్ర పరిస్థితిపై శ్రీ సంజీవయ్య అభిప్రాయాలు నిర్భీకంగాను, సహేతుకంగాను వున్నట్టు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 15—

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి నిర్భీకతతో, సహేతుకమైన అభిప్రాయాలను వెలిబుచ్చినందుకు శ్రీ దామోదరం సంజీవయ్య గారికి తెలంగాణా ప్రజలు ఎల్లప్పుడు కృతజ్ఞులై వుండగలరని మాజీమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

అయితే, తెలంగాణా ప్రజానాయకులు, ముఖ్యంగా ఎం.ఎల్.ఎ.లు, ఎం.పి.లు "ఏ కారణంచేతనో" రాష్ట్ర పరిస్థితిపై కనీసం శ్రీ సంజీవయ్యగారు చేసినట్టుగానైనా, సహేతుకమైన అభిప్రాయాలను వెలిబుచ్చకపోవడం మిక్కిలి విచారకరమని శ్రీ కొండా లక్ష్మణ్ పేర్కొన్నారు.

తెలంగాణా ఆందోళనను బలపరచవలసిందిగా లెజిస్లేటర్లకు, పార్లమెంటు సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కనీసం తెలంగాణా ప్రాంతం ప్రజలైనా దాదాపు గుర్తి కాకుండా చేయడానికి ఎట్టి త్యాగాలకైనా సంసిద్ధం కావలసిందిగా ఆయన వారిని కోరారు.

రక్షణలుగా చెప్పబడుతున్నవాటిని పరిశ్రమించవలసిన శ్రీ లక్ష్మణ్ నేడు పత్రికలకు విడుదలచేసిన ప్రకటనలో వివరించారు. ఎన్నోండు సంవత్సరాలు గతించినప్పటికి రక్షణలుగా చెప్పబడుతున్నవాటిని అనేక రంగాలలో అమలుచేయడం జరగలేదని, అందువల్ల తెలంగాణాకు కలిగిన నష్టం తీర్చరానిదని శ్రీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

బంద్ విజయమైనట్టు వెల్లడి

నేడు తెలంగాణా బంద్ విజయవంతమైనట్టు ఆయన చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని కోరుతూ తెలంగాణా ప్రజలు తమ అభిప్రాయాన్ని నేటి బంద్‌లో ప్రదర్శించి చూపారని ఆయన అన్నారు. తాను ప్రధాని శ్రీమతి గాంధీని ఒకటి లేదా రెండు రోజులలో కలుసుకొన్నప్పుడు, ఆమెకు తెలంగాణా ప్రజల అభిప్రాయాలను తెలియజేయగలనని శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు.

రాజ్యాంగం సవరణబిల్లు: లోకసభసమ్మతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15—లోకసభ నేడు రాజ్యాంగం 22వ సవరణ బిలును ఆమోదించింది 369 ఓట్లు అనుకూలంగా రాగా, 24 ఓట్లు మాత్రమే వ్యతిరేకంగా వచ్చాయి

అస్సాంలోని కొండ ప్రాంతాలకు ఉప రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది.

జనసంఘం మినహా తక్కిన అన్ని పార్టీలు బిలును బలపరచాయి.

మంత్రుల ఇళ్ళ ఎదుట 'ధరణ'

నేటి నుంచి జరపాలని ప్రజాసమితి నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 15 — ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలని కోరుతూ గవర్నరు, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రధాన న్యాయమూర్తి శాసనసభ్యుల నివాస గృహాలముందు రేపటినుంచి "ధరణ" జరుపుతామని తెలంగాణా ప్రజాసమితి నేడు ప్రకటించింది.

సమితి అధ్యక్షురాలు శ్రీమతి సదాలక్ష్మి ఈ ప్రకటన చేస్తూ, జిల్లా కేంద్రాలలో రెవిన్యూ కార్యాలయాల ముందు, గ్రామ స్థాయిలో సర్పంచుల ఇళ్ళముందు "ధరణ" జరుపుతామని అమె తెలియజేశారు.

నేడు జరిగిన హర్తాళ్ జయప్రదమైందని "ప్రధానమంత్రి అధ్యాశ నూతానికి కేంద్ర హోంమంత్రి ధోరణికి యిది తమిన సమాధానమని" అమె చెప్పారు.

నేడు వెలాదిమందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నట్లు అమె చెప్పారు.

ఆంధ్రవ్యాంకి, గౌరిగుడా, రామకుందిర్ బ్యాంకిస్ట్రీట్ మొదలైన అనేక ప్రాంతాలలో పోలీసులు లాఠీచార్జి చేసినట్టు అమె ఆరోపించారు.

ప్రధాని ప్రకటన

41 మంది తెలంగాణా కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. ల హర్షామోదాలు

రాష్ట్ర విభజన కూడా తగదని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 15—

తెలంగాణాకు చెందిన 66 మంది కాంగ్రెసు శాసనసభ్యులలోను 41 మంది నేడొక సంయుక్త ప్రకటనలో తెలంగాణా సమస్యపై ప్రధాని సూచించిన అష్టసూత్ర పథకం పట్ల హర్షామోదాలు వ్యక్తపరచారు.

సంతకాల ఉద్యమం లేవదీసి ముఖ్యమంత్రి అనుసరిస్తున్న విధానాలను గర్హిస్తూ తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చొక్కారావు ఒక ప్రకటన చేశారు.

రాష్ట్ర విభజనను కూడా వారు తమ ప్రతిపాదిస్తూ వ్యక్తపరచారు.

అసెంబ్లీ భవనంలోని కమిటి రూమ్‌లో నేటి ఉదయం జరిగిన ఇష్టాగోష్ఠి సమావేశం అనంతరం ఈ సంయుక్త ప్రకటన వెలువడింది. ఇష్టాగోష్ఠి సమావేశంలో దాదాపు రెండున్నర గంటలసేపు చర్చలు జరిగాయి.

పైపుచేసిన సంయుక్త ప్రకటన కాపీలను వార్తాసంస్థతికలకు పటేల్‌పాయంత్రంరాష్ట్ర సమాచారశాఖద్వారా అందచేయడం జరిగింది.

ఈ ప్రకటన పై ఎవరి సంతకం లేదు. అసలు శాసన సభ్యుల సంతకాలు లేనేలేవు.

అయితే, ఒక మంత్రి ప్రతి వర్తా ప్రతికదు, విలేకరికి వెలిపోర్ చేసి వారి విజ్ఞప్తిని గురించి చెప్పారు.

సంతకాలు చేసిన ప్రముఖ శాసన సభ్యుల పేర్లను ఆయన లేవు ఇష్యగలమని అన్నారు.

ప్రధాని ప్రకటనపై తెలంగాణా కాంగ్రెసు శాసనసభ్యులలో భిన్నాభిప్రాయాలున్నట్టు తెలియవచ్చింది. ఒక వర్గం ప్రధాని ప్రకటనను సమర్థించగా, మరొక వర్గం ప్రత్యేక తెలంగాణా వాదాన్ని సమర్థించినట్టు తెలియవచ్చింది.

అందుచేత, ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఈ సమస్యను కొద్ది రోజులలో చర్చించనున్నదని, అప్పటి వరకు వేచివుండడం సముచితమని విన్న అభిప్రాయపడడం జరిగింది.

అయితే ఇంతలోనే రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు హైదరాబాద్‌లో వున్న కాంగ్రెసు శాసనసభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటుచేశారు. ఎట్టి సమావేశం ఏర్పాటు చేయడానికి సంబంధించిన ఉచితానుచితాలను గురించి ప్రాంతీయ సంఘం

(మిగతా 4 వ పేజీలో)

కనుపించుటలేదు

ఉష 12 సంవత్సరములు, ఎత్తు ఫుమారు 4 అడుగులు, నలుపు రంగు,

అరుణ 8 సం॥లు, ఎత్తు ఫుమారు 3½ అడుగులు, బొమనఛాయ.

పై గుర్తులుగల అమ్మాయిలు 10-4-69 నుండి కనుపించుటలేదు. వారి ఆచూకీ తెలిసినవారికి రు. 116 లు బహుమతి, భద్రులు ఇవ్వగలను.

అమ్మాయిలా :
మీరు వెళ్ళినప్పటినుండి మేమంతా చాలా దిగులుతో వున్నాం. మీ అమ్మ మంచం పట్టినది. మీరు పరీక్షలలో తప్పినమా ఏమి కోపగించకు కనుక వెంటనే ఇంటికి రావలయును. మీ అడ్రసు తెలిసిన డబ్బు పంపగలను.

తండ్రి కామినేని శేషగిరిరావు,
ఫోన్ నెం. తేలప్రోలు 29 అత్కూరు P.O; గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా.

నేడే విడుదల!
మాటల్తో ప్రారంభం
విజయవాడ-జై హింద్ * గుడివాడ-శ్రీ వెంకటేశ్వర థియేటర్
హైదరాబాద్ మూవీస్ చిత్రం
అర్ధరాత్రి
జగ్గయ్య, భారతి, రమణారెడ్డి, రాధిక, కల్పన, నాగయ్య
నిర్మాత : పి. గంగాధరరావు.
దర్శకత్వం : పి. సాంబశివరావు.
— ప్రీమియర్ రిలీజ్.


జానపద చిత్రలోకంలో ఒక వినూత్న సంచలనం కలిగించిన చిత్రం!
సురేష్ మూవీస్ వారి
బొమ్మలు చెప్పిన కథ
దర్శకుడు జనిశ్వరాధం
నిర్మాత డి.రామానాయుడు
నవయుగ. NVKR

ముఖ్య ప్రకటన

తమ్ముడూ : సత్యనారాయణ

నీవు ఇల్లు వదలి వెళ్ళినప్పటినుంచి మన తండ్రి కొలారి రామారాయుడు గారు నీకోసం బెంగపడి మనోవ్యాధివల్ల 10-4-69 న స్వర్గస్థులైరి. పెద్ద కర్మ 20-4-69 ఆదివారం జరుగును. కాబట్టి నీవు ఎక్కడవున్నా తప్పక రాగలవని లక్షించుచున్నాను. నీవు ఇప్పటికైనా వచ్చి నీకోసం విరంతరం దుఃఖించుచున్న మన తల్లిగారిని కాపాడగలవని నమ్ముచున్నాను.

ఇట్లు
నీ సోదరుడు
కొలారి వెంకటేశ్వర్లు,
నిడుముక్కల, గుంటూరుజిల్లా.
తేదీ: 15.4.69



1969 ఏప్రిల్ 16 బుధవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర చైత్ర అమావాస్య
అమావాస్య : రా॥ 11–46 రేవతి : పా॥ 5–52
శేష వర్జ్యం : ఉ॥ 7–09 వరకు

1969 ఏప్రిల్ 17 గురువారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ పాడ్యమి
పాడ్యమి : రా॥ 12–24 అశ్విని : సా॥ 7–02
వర్జ్యం : ప॥ 2–50 నుంచి 4–31 వరకు
" తె॥ 5–17 " "

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

అభినందన

సాహసోపేతంగానే కాక, ఉదాత్తంగా వున్నది హైదరాబాద్ పత్రికా విలేకరులతో తాను జరిపిన గోష్ఠిలో శ్రీ దామోదరం సంజీవయ్యగారు చేసిన ప్రకటన. దానిలో జంకు కొంకులు లేవు, కప్పదాట్లు లేవు, నాలుక చివరి మాటలు లేవు, నీళ్ళు నమలడాలు లేవు. చెప్పగోరిన దాన్ని కుండ బద్దలు గొట్టినట్టు ఆయన చెప్పారు. అంటించవలసిన చురకలను గట్టిగానే అంటించారు. "కర్ర విరగని, పాము చావని" పద్ధతిలో వస్తున్న ప్రకటనలతో మబ్బు క్రమ్మిన మన రాజకీయాకాశంలో ఆయన ప్రకటన ఒక మెరుపుతీగ.

ఈ గోష్ఠి సందర్భంలో విలేకరులు వేసిన ప్రశ్నలలో కొన్నింటికి ఆయన బదులు చెప్పలేదన్న సంగతి మాకు తెలుసు. ప్రత్యేక తెలంగాణావాదనకు తాను అనుకూలమో, ప్రతికూలమో చెప్పడానికి ఆయన నిరాకరించిన సంగతి కూడా మాకు తెలుసు కాని, ఆయన స్వయంగా వివరించినట్టు, సామరస్యపూర్వకంగా సమస్యాపరిష్కారాని కేమి, రాష్ట్ర సమైక్యతా రక్షణ కేమి భంగం కలిగించడం ఎవరికైనా తగదు. ఈ ప్రధాన లక్ష్యాలను విస్మరించరాదు కనకనే ఆయన ప్రకటన సాహసోపేతమైనది మాత్రమే కాక, ఉదాత్తమైనదని మేము భావిస్తున్నాము.

కళ్ళున్నవారికి, చెవులున్న వారికి కొంత కాలంగా ఒక విషయం సువిదితమే. ప్రస్తుత మంత్రివర్గం రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయింది.

శాసనసభలో మంత్రివర్గానికి మెజారిటీ వుండవచ్చు శాసనసభ్యులైన నవారు– కాంగ్రెసు వారే కాక, ప్రతిపక్షాలకు చెందినవారిలో కొందరు సయితం — ముఖ్యమంత్రిపట్ల తమకు విశ్వాసం వున్నట్టు ప్రకటనలు చేయవచ్చు. అయినా, ప్రజావిశ్వాసాన్ని రాష్ట్ర మంత్రివర్గం, విశేషించి, ముఖ్యమంత్రి, పూర్తిగా కోల్పోయినారన్న విషయమై సందేహానికి ఆస్కారమే లేదు.

ప్రజాబాహుళ్యం హర్షామోదాలతో పదవిలోకి వచ్చిన తర్వాత, శాసనసభలోని తన బలం ఏమీ తగ్గకపోయినా, ప్రజల విశ్వాసాన్ని మాత్రం పూర్తిగా కోల్పోయిన మంత్రివర్గాలు మన దేశంలోనే కాదు, అన్ని దేశాలలో–మన కాలంలోనే కాదు, అన్ని కాలాలలో – కనబడుతూ వుంటాయి. అట్టివాటిలో జత చేర్చదగిందే శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం.

ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన కారణంగానే ఆయన ప్రజల మధ్యకు వెళ్లడానికి సాహసించలేకపోతున్నాడు. ఆయన అరెస్టు చేయించి, జెయిళ్ళలో పెట్టించినవారు కాక, ఆయనే నిజంగా ప్రస్తుతం ఒక ఖైదీ. పోలీసు కాపుదలలేకుండా వీధులలోకి ఆయన వెళ్లలేకపోతున్నారు ఇక విమానాశ్రయానికి వెళ్ళాలంటే, దారి పొడుగునా బందోబస్తు చేయవలసి వస్తున్నది. ఇంత చేసినా, చివరికి విమానాశ్రయంలో దొడ్డి దారివెంట ప్రవేశించవలసి వస్తున్నది.

కాసేపు హైదరాబాద్, సికిందరాబాద్‌ల సంగతి విడిచి పెట్టండి రాయలసీమలో, కోస్తా జిల్లాలలో, చివరికి తమ నరసరావుపేటలోనైనా పోలీసుల రక్షణ లేకుండా ఆయన ఈనాడు సభ పెట్టగలరా? ఉపన్యాస మివ్వగలరా?

ఈ స్థితిలో ముఖ్యమంత్రి పడిపోయిన తర్వాత "ఆయనపట్ల శాసన సభ్యులు అధిక సంఖ్యాకులు విశ్వాసాన్ని ప్రకటించడంలేదా?" అన్నది అర్థంలేనిప్రశ్న. ఈ విషయాన్నే నిన్న శ్రీ సంజీవయ్య కొంత మృదువుగా చెప్పారు. "ముఖ్యమంత్రులు కేవలం అసెంబ్లీలలోనే పనిచేయరు, వారు ప్రజల మధ్యకు వెళ్ళాలి ఇక్కడ మంత్రు లందరు ఇళ్ళలోనే కూర్చున్నారు" అని ఆయన చెప్పినమాటను న్యూఢిల్లీ విశదీకరించుకోగలదో, లేక, అది చెవిటి తరహాగానే వ్యవహరిస్తూపోగలదో వేచిచూడాలి.

పరిపాలనలో అసమర్థత కొంతవరకు సహ్యం కావచ్చు. కాని, అసమర్థతతో పాటు అహంకారం కూడా వుంటే, అది దుస్సహమౌతుంది. అహంకారంతో కూడిన అసమర్థ పరిపాలనే నేటి సంక్షోభానికి మూలకారణం.

ఈ విషయాన్ని కూడా కొంత మృదువుగా నిన్న చెప్పినందుకు శ్రీ సంజీవయ్యను మేము అభినందిస్తున్నాము.

ప్రస్తుత సంక్షోభ కారణాలను ధైర్యంగా, న్యాయంగా వివరించిన శ్రీ సంజీవయ్య దాని నివారణకు తీసుకోదగు ప్రథమ చర్యను కూడా ఇదే విధంగా విడమర్చి చెప్పివుంటే ఆయన మరింతగా అభినందనపాత్రులై వుండేవారు.

న్యూఢిల్లీ చర్చల తర్వాత ప్రధాని ఇందిర ప్రకటించిన అష్టసూత్ర ప్రణాళిక మంచి చెడ్డలు ఎట్టివైనా, దాన్ని అమలు పరచవలసింది శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గమే ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన ఆయనేమి, ఆయన మంత్రివర్గమేమి అధికారంలో వుండగా అష్టసూత్ర ప్రణాళిక సరిగా అమలు జరగగలదన్న నమ్మకం తెలంగాణా వారికి కలగగలదా? అయినప్పుడు ప్రస్తుత మంత్రివర్గం మారడం, దాని నాయకుడు మారడం ప్రథమావసరమని శ్రీ సంజీవయ్య చెప్పకపోవడం ఆయన నిన్న చేసిన ప్రకటనలో ఒక లోపం కాదా?

స్పష్టంగా లేకపోయినా, ఒక ధ్వనిగా ఈ విషయం నిన్నటి ప్రకటనలో లేకపోలేదు గాని, ప్రస్తుత పరిస్థితిలో అది ఎంతమాత్రం చాలదు.

'సూయెజ్ ప్రాంతంలో పోరాటానికి ఈజిప్టుదే బాధ్యత'

భద్రతా సంఘానికి సమితి పరిశీలకుని ఫిర్యాదు

న్యూయార్క్, ఏప్రిల్ 15— సూయెజ్ కాల్వ ప్రాంతంలో నిన్న సంఘర్షణకు అరబ్ రిపబ్లిక్‌దే బాధ్యత అని సమితి పరిశీలక బృందం నాయకుడు జనరల్ ఓడ్ బుల్ తన వివేదికలో పేర్కొన్నాడు.

ఆ ప్రాంతంపైగా ఎగిరిన విమానాలలో ఎక్కువ భాగం ఈజిప్టు దిశనుంచి తూర్పు దిశగా వెళ్ళినవని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు అందజేసిన తాజా వివేదికలో శ్రీ బుల్ స్పష్టంచేశారు.

సమితి పరిశీలకుల మూడవ మేరకు ముందుగా యుద్ధ విరమణను అమలు జరిపింది ఇజ్రాయెల్ సైనికులని. ఆ తర్వాత అరబ్ రిపబ్లిక్ సైనికులు అమలు జరిపారని ఓడ్‌బుల్ చెప్పారు

శ్రీ రామదాస్‌గాంధి అంత్యక్రియలు

బొంబాయి, ఏప్రిల్ 15— రాత్రి మృతిచెందిన శ్రీ రామదాస్ గాంధి భౌతిక కాయానికి నేటి మధ్యాహ్నం అంత్యక్రియలు జరిపారు.

అంతకుముందు ప్రజల దర్శనంకోసం జిన్నాహౌలువద్ద వుంచిన ఆయన భౌతిక కాయాన్ని వందలాది ప్రజలు సందర్శించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, ఆయన మంత్రివర్గ సహచరులు శ్రీయుతులు యాగ్నిక్, పి. కె. సావంత్ పి. సి. సి. అధ్యక్షులు శ్రీ హఫీజ్‌ఖాన్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యు.ఎన్. దేబర్ ఆయన భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలను వుంచారు.

ప్రధాని సంతాపం

శ్రీ రామదాస్ గాంధి మృతిపై మహాత్మాగాంధితోగల మరొక సంబంధం విచ్ఛిన్నమైనట్లు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు.

దుఃఖంలోవున్న ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని సానుభూతి తెలిపారు.

(లోపల వార్తలు మూడవ పేజీలో)

డ్రెహోడాన్, ఏప్రిల్ 14 తెలంగాణాలో జరుగుతున్న దౌర్జన్య చర్యలను ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బి. గోపాల రెడ్డి ఖండించారు. కేంద్రం నియమించిన ఉన్నతాధికార సంఘం ఆ ప్రాంతంలో పరిస్థితిని మెరుగుపర్చడానికి సహాయపడగలదని ఆయన ఆశాభావం వ్యక్తపరచారు.

పెయ్యి సంవత్సరాలనాడు

చైనాను చిత్తుగా ఓడించిన టిబెట్

చైనా ఇంపీరియలిస్టులపై కత్తిగట్టి, వారి మెడ వంచిన గౌరవం చరిత్రలో మొదటిసారిగా టిబెట్‌కే దక్కింది. టిబెట్ రాజు రాంగ్‌సాన్ గాంపో మొట్టమొదట చైనా చక్రవర్తిని కుమారై నిచ్చి బంధుత్వం కలుపుకోవలసిందిగా కోరాడు. టిబెట్ రాజు చేసిన అభ్యర్థన ఆయనకు అవమానంగా తోచింది. దాచిన స్నేహ హస్తాన్ని కాలదన్నాడు చైనీయుడు. మార్గాంతరంలేక బ్రహ్మాండమైన సైన్యంతో టిబెట్ రాజు చైనాపై దాడిచేసి బలవంతంగా రాజకుమారిని వివాహమాడాడు. అయితే ఆయనకూడా బౌద్ధమతం స్వీకరించవలసి వచ్చింది. అయినప్పటికీ, ఇటు బంధుత్వంకాని, అటు చక్రవర్తి బౌద్ధమతావలంబనంకాని ఉభయదేశాల మధ్య సత్సంబంధాలను సుప్రతిష్ఠితం చేయలేకపోయాయి. చైనా సామ్రాజ్య విస్తరణ వైఖరి–ముఖ్యంగా సింకియాంగ్‌లో తన అధికారం తిరిగి నెలకొల్పుకోవాలని చైనా చేస్తున్న యత్నాలు–టిబెట్‌కు శరాఘాతంగా పరిణమించాయి. ఉభయదేశాల మధ్య దాదాపు రెండు వందల సంవత్సరాలు యుద్ధాలు జరుగుతూనే వచ్చాయి. ఎట్టకేలకు కూచా, కోటన్, కరాస్టర్, కాస్టర్లలో టిబెటను తమ సార్వభౌమాధికారాన్ని నెలకొల్పగలిగారు. క్రమక్రమంగా మధ్య ఆసియాలో చైనా పాలనలోవున్న సర్వభూ భాగాన్ని టిబెటన్లు కైవసం చేసుకున్నారు.

ఈరకంగా గూడలు కుంగిపోయినప్పటికి చైనా పాలకుల సామ్రాజ్యదాహంమాత్రం తీరలేదు. ఎలాగైనా టిబెటన్లనుంచి కొరియాను స్వాధీనంచేసుకోవాలనే ఉద్దేశంతో యుద్ధానికి సిద్ధమైనారు. జాయ్ చుంగ్ చక్రవర్తి ఎట్టకేలకు సైనికంగా విజయం సాధించగలిగాడు. కాని, కొరియన్ ప్రజోద్యమాన్ని అణచడం ఆతనికి సాధ్యం కాలేదు. లక్షన్నర సైన్యం ఏర్పరచినా. సైన్యాధికారులతో సహా 80వేల మంది బందీలైనా టిబెటన్లు హోరాహోరీగా పోరాడారు. చిట్టచివరకు ఎలాగైతేనేమి చైనా భూతం కొరియాను స్వాహా చేయనేచేసింది.

కుబ్లాఖాన్ సార్వభౌమాధిపత్యం

కుబ్లాఖాన్ చైనా సింహాసనాన్ని అధిష్ఠించాడు. ఖాన్ తూర్పు ఆగ్నేయాసియా సంతతిని ఒక్కసారిగా తన ఉక్కు పాదాలక్రింద లాక్కుందామను కున్నాడు. తన అధిపత్యాన్ని అంగీకరించవలసిందిగా ఆదేశిస్తూ వివిధ ప్రాంతాలకు దూతలను పంపాడు, కుబ్లాఖాన్ పంపిన దూతలు పరాభూతులై వెనుదిరిగి వచ్చారు. దాదితో విస్ఫుర్తొక్కిన కోతివలె ఖాన్ ఇండో–చైనా, ఇండోనీసియాలపై సైన్యాలను దూకించాడు, 1274లో జపానీమీదికి 2,65,000 సైన్యాన్ని పంపాడు. 13 వేల మంది సైనికులు విహతులుకాగా, మిగిలినవారు ప్రాణాలు దక్కించుకొని, మరలివచ్చారు. 1281 లో తిరిగి జపాన్‌పై దండయాత్ర చేశారు. ఈ సారి కుబ్లాఖాన్ తలకు బొప్పికట్టింది. 30 వేలమంది సైన్యం హతమైపోయారు, 70 వేలమంది బందీలైనారు. 1287 లో ఆతని జాతకంలో మార్పువచ్చింది. ఆ ఏడాది బర్మాను స్వాధీనంచేసుకున్నాడు. హిందూ వలసరాజ్యాలైన జంపా (వియత్నాం), జావాలను లొంగదీసుకున్నాడు. కంబూజా, సియామ్, మలయా రాజ్యాదినేతలను తనకు లొంగిపోవలసిందిగా దూతలద్వారా ఆదేశించాడు. కాని, వారు దానికి నిరాకరించి, సాంప్రదాయకమైన ఏవోకొన్ని బహుమతులనుమాత్రం పంపారు. అంతటితో ఆసియా అంతటా తన సార్వభౌమాధిపత్యాన్ని సుప్రతిష్ఠం చేయగలిగినందుకు కుబ్లాఖాన్ సంతృప్తి చెందాడు.

కుబ్లాఖాన్ సాధించిన విజయాలలో అత్యంత ఘనమైనది టిబెట్‌ను స్వాధీనపరచుకోవడం. టిబెట్‌పై తన సార్వభౌమాధిపత్యాన్ని నెలకొల్పి పరిపాలనా బాధ్యతలు లామాలకు అప్పగించాడు. ఆ నిమ్నట స్వతంత్రరాజ్యంగా టిబెట్ 18 వ శతాబ్దంవరకు తన ప్రతిపత్తిని కాపాడుకొంటూనే వుంది.

17 వ శతాబ్దంలో మంచూరియాకు చెందిన మంచూలు చైనా అధినాయకులైనారు. జాత్సింగ్ వంశీయులైనారు, జాత్సింగ్ వంశీయులైన వీరు–క్రీస్తుశకం 1644 నుండి 1911 వరకు–దాదాపు మూడు శతాబ్దాలు చైనాను ఏకఛత్రాధిపత్యంగా పాలించారు. మంగోలియన్లకు వలెనే ఈ జాత్సింగ్ వంశీయులకు కూడా దురాక్రమణ బుద్ధి అబ్బింది. 1736 నుండి 1796 వరకు 60 సంవత్సరాలపాటు సామ్రాజ్య మేలిన కియాన్‌లాంగ్ పరిపాలనలో వీరి అధికార దాహం స్పష్టంగా గోచరిస్తుంది. అప్పుడు మధ్య ఆసియా అంతా కొన్ని స్వతంత్ర రాజ్యాలుగా విభజింపబడి వుండేది. కియాన్‌లాంగ్ ఆ స్వతంత్ర రాజ్యాలపై విరుచుకుపడి మంగోల్ జాతీయులను మట్టుబెట్టాడు, ముస్లిమ్ వంశీయులను ఓడించాడు.

బర్మాపై చైనా కన్ను

ఆ తర్వాత చైనా సామ్రాజ్యవిస్తరణ కన్ను బర్మాపై పడింది. పూర్వం అయిదువందలేండ్లపాటు కుబ్లాఖాన్ పాలించాడు కాబట్టి బర్మా రకరకాలదిక్కులవైపు, మూడుసార్లు సైన్యం పంపాడు. అయితే, పాపం ఆతనికి మూడు పర్యాయాలూ పరాజయమే సంభవించింది. తర్వాత ఆయన దృష్టి "అన్నాం" రాజ్యంపైకి మళ్ళింది. అన్నాం రాజు మాత్రం చైనా సార్వభౌమాధికారాన్ని అంగీకరించడానికి సిద్ధమైనాడు. కాని, ఆ రాజ వంశయుడైన మరొక వీరశేఖరుడు ఫ్రెంచివారి సహాయంతో టోంకిన్, అన్నాం, కొచిన్–చైనాలను సంపూర్ణంగా స్వాధీనపరచుకొన్నాడు. మంచూ చక్రవర్తులు తమకే అధికారాన్ని అంగీకరించాలని జపాన్, కొరియా, బర్మా, నేపాల్ రాజులకు శ్రీముఖాలు పంపారు. వారి శ్రీముఖాలను అయా దేశాలవారు తిప్పికొట్టారు. ఈ సారి టిబెట్‌పైతమ సార్వభౌమాధిపత్యాన్ని పునఃప్రతిష్ఠించుకోవాలని పహాయత్తమైనారు. కుబ్లాఖాన్ టిబెట్‌ను జయించి, పాలనాధికారాలను లామాలకు సంక్రమింపజేశారు.

మింగ్ వంశీయుల పాలనా కాలంలో– క్రీస్తుపూర్వం 1368 నుంచి 1644 వరకు–అంటే దాదాపు మూడువందలేండ్లు టిబెట్‌తో చైనాకు ఎట్టి రాజకీయ సంబంధ బాంధవ్యాలు లేవు. అయితే దలైలామా చైనా పందర్శించిన సందర్భంలో చైనీయులు స్వతంత్ర రాజ్యాధినేతకు ఇవ్వవలసిన పరమ గౌరవ లాంఛనాలతో ఆయనకు అఖండ స్వాగతమిచ్చారు. ఇలా వుండగా టిబెట్‌పై దాడిచేసిన సుంగార్ జాతివి అణగద్రొక్కడానికై అయితే దలైలామా మంచూ చక్రవర్తి సహాయం అర్థించాడు, తక్షణమే మంచూ చక్రవర్తి సుంగార్ జాతియులను ఓడించి పారద్రోలాడు. కాని టిబెట్‌ను చైనావారికి ప్రాంతమన్నాడు. 1911లో మంచూ రాజుల పరిపాలన అంతమైపోయింది. టిబెట్ తిరిగి తన స్వతంత్ర ప్రతిపత్తిని నిలబెట్టుకొన్నది. దలైలామా పరిపాలనాధికారాన్ని స్వీకరించాడు.

దురాక్రమణ వాంఛ అనేది అంతంతమాత్రంగా అంతమయ్యే లక్షణం కాదు. అది రావణాసుర కాష్ఠంలాగా రాజుకుంటూనే వుంటుంది. చైనాలో ఎవరు సింహాసనాన్ని అధిష్ఠించినా–మంగోలులైనా, మంచూలైనా, కాకపోతే వంశీయులేఅయినా–దురాక్రమణ ద్వారా సామ్రాజ్య విస్తరణకు వారు నడుం కట్టని క్షణం లేదు.

1950లో చైనాలో కమ్యూనిస్టుల పరిపాలన ప్రారంభమైనది. అంటే చౌ ఎన్ లై శకం ప్రారంభమైనదన్నమాట. ఆ ఏడాదే టిబెట్‌పై దండయాత్ర సాగించాడు చౌ ఎన్ లై. నవంబరు 13వ తేదీనాటికి చైనా సేనలు లాసా నగరాన్ని చేరుకున్నాయి. చైనా సార్వభౌమత్వాన్ని టిబెట్ అంగీకరించింది. టిబెట్ ఆంతరంగిక పరిపాలనాధికారాన్నికూడా తానే స్వీకరించి చౌ ఎన్ లై "శకపాల పాలన" సాగిస్తుంటే, దలైలామా 1959 లో ఇండియాకు వచ్చేశాడు. ఈ రకంగా టిబెట్‌ను కబళించి, వారి సంస్కృతీ సంప్రదాయాలను ధ్వంసంచేసి, చిట్టచివరకు టిబెట్ జాతినే నామరూపాలులేకుండా నాశనంచేయడానికి చైనా యత్నాలు జరిపింది. ఇంకా ఆ యత్నాలు సాగిస్తూనే వుంది.

సవ్యత్యాసములంగావున్న ఇండియాపై చైనా కన్ను పడ్డాయి. ఆసియాలో ఒక వెలుగు వెలగాలని చైనా కంటున్నకలలు ఏమి కానున్నాయో! అటు రష్యాలోను, ఇటు అమెరికాలోను, మధ్య ఇండియాలో కూడా విభేదవైషమ్య కృత్యాలను కొనితెచ్చుకున్న చైనాకు ఈ అణుయుగంలో పుట గతులుంటాయా?

—శ్రీ జె. రాధాకృష్ణమూర్తి

జంటనగరాలలో పాక్షికజీవితం పూర్తిగా స్తంభన

(1 వ పేజీ తరువాయి)

ఈ సమ్మెలో దాదాపు 150 వేల మంది తెలంగాణా ఉద్యోగులు పాల్గొన్నట్లు తెలంగాణా ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ ప్రకటించారు.

కొన్ని హోటల్సును నేటి ఉదయం తెరచినప్పుడు వాటిని మూసివేయ వలసిందిగా కొంతమంది పెరిపోసు ద్వారా వారిని హెచ్చరించిన తర్వాత మూసివేశారు.

విద్యార్థులు జట్టులు, జట్టులుగా తిరుగుతూ దుకాణాలను మూసివేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆర్. టి. సి. నేడు కూడా జిల్లాలకు సర్వీసులను రద్దుచేసింది, జిల్లాలనుంచి కూడా రాజధానికి బస్సులు రాలేదు.

నేటి ఉదయం కొన్ని రిక్షాలు రోడ్లమీద కనిపించినవికాని, ఆందోళనకారుల విజ్ఞప్తిని పురస్కరించుకొని వాటినికూడా ఉంచకుండా సంహరించుకొన్నారు.

హోటళ్ళు, దుకాణాలు మూసివేత

తెలంగాణా ప్రజాసమితి, విద్యార్థికార్యాచరణ సంఘం విజ్ఞప్తిని పురస్కరించుకుని జంటనగరాలలోని హోటళ్ళు, దుకాణాలు, తదితర వ్యాపార సంస్థలను నేడు తెరవలేదు.

తెలంగాణా ప్రజాసమితి, విద్యార్థికార్యాచరణ సంఘంవారు నేడు "తెలంగాణా పోరాటదినం"గా పరిగణిస్తున్నారు.

పాల కేంద్రం దగ్గర

ప్రదర్శకులు సికిందరాబాద్‌లోని ఒక పాలకేంద్రాన్ని దగ్గం చేశారు, పలుచోట సబర్బన్ రైళ్ళపై రాళ్ళు విసిరారు.

సుమారు వందమంది ప్రదర్శకులు బేగంపేట స్టేషన్‌వద్ద రైలు మార్గంపై బైఠాయించి ఒక ప్యాసింజర్ రైలును ఆపివేశారు. ఒక గంట తరువాత పోలీసులు వచ్చి ప్రదర్శకులను తొలగించగా రైలు కదిలింది.

పోలీసులతో ఆట

ప్రదర్శకులు పెక్కుచోట్ల పోలీసులతో దాగుడుమూత లాడారు, సందులలో గొందులలో పోలీసులకు దొరకకుండా అటు ఇటు పరుగెత్తారు. ఇళ్ళ కప్పుల మీద కూర్చుని పోలీసు ట్రక్కులను అవదానికి రోడ్లపైకి పెద్దపెద్ద బండలను దొర్లించారు.

బేగంపేట వద్ద ఒక సందులో పరిశ్రమల మంత్రి ఇంటికి సమీపంలో కొందరు ప్రదర్శకులు రాళ్ళు, లాఠీలు చేత బట్టి దారినవెళ్ళే ప్రతి వాహనంపై, సైకిళ్ళపై కూడా దాడి చేశారు.

వీరి దాడికి ఒక పత్రికా విలేకరి కూడా గురి అయారు. మరొక విలేకరి "జై తెలంగాణా"అని నినాదంచేసి దెబ్బలనుంచి తప్పించుకున్నాడు.

కొంచెం దూరంలోవున్న పోలీసు బృందానికి ఈ విషయం తెలుపగా జోక్యం చేసుకొనడానికి వారు నిరాకరించారు. తమపైకూడా దాడిచేస్తారని వారు భయపడ్డారట.

న్యాయవాదులచే కోర్టుల బహిష్కరణ

లోగడ తాము తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తెలంగాణా న్యాయవాదులు హైకోర్టుతో సహా కోర్టు లన్నింటిని నేడు బహిష్కరించారు.

63 పరిశ్రమల మూసివేత

సనత్ నగర్ పారిశ్రామిక ప్రాంతంలోవున్న 83 పరిశ్రమలలోను 63 నేడు మూతపడినవి. 5700 మంది కార్మికులలోను 4800 మంది పనికి హాజరుకాలేదు.

నాలుగు పెద్ద పరిశ్రమలలోను ఒకటి పూర్తిగా మూతపడగా మరి మూడు సంస్థలు చాలా కొద్ది మంది కార్మికులతో పనిచేసినవి.

పోలీసుల మీద రాళ్ళు, ఇటుకలు విసిరినట్టు ఆరోపణ కొందరు కార్మికులపై కేసులు నమోదు చేశారు.

పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద లాఠీ చార్జి

పోలీసు కంట్రోల్ రూమ్‌వద్ద వినాదాలు చేస్తున్న ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు.

ప్రదర్శకులలో కొందరు గాయపడ్డారు. వీరు ఇంతకు పూర్వంఆబిడ్స్‌వద్ద నిషేధాజ్ఞలను ఉల్లంఘించి అరెస్టు అయ్యారు. లారీలలో వారిని పోలీసు కంట్రోల్ రూమ్ వద్దకు తీసుకువచ్చారు. వారిని వెళ్ళిపోవలసిందిగా పోలీసులు కోరారు. అయితే ప్రదర్శకులు వినాదాలు చేశారు.

స్థానికంగా ప్రచురించే రెండు దిన పత్రికలలో సిబ్బంది హాజరుకాలేదు, అందుచేత రెపటి సంచికలు వెలువడకపోవచ్చు,

వరంగల్లు బంద్

వరంగల్లులో పూర్తిగా బంద్ జరిగింది. అన్ని దుకాణాలను, ఆఫీసులను మూసివేశారు. బస్సులు, రిక్షాలు నిలిచిపోయాయి కార్మికులు, దుకాణాల ఉద్యోగులు, విద్యార్థులు పెద్దపెద్ద ఊరేగింపులు చేశారు.

ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి దాదాపు రెండు వేలమంది నిషేధాజ్ఞను ధిక్కరించి అరెస్టు అయినట్టు ప్రకటించగా, నూరుమందివి మాత్రమే కన్ఫర్మ్‌చేశారు తీసికొని, అందులో ఆరవైమందిని తర్వాత విడుదలచేసినట్టు పోలీసులు చెప్పారు.

జఫర్‌గూడెంలో జీపుకు నిప్పు

హైదరాబాద్, ఏప్రిల్ 15— వరంగల్లు జిల్లాలోని జఫర్‌గూడెంవద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఒక జీపుకు శనివారం అర్ధరాత్రివేళ కొందరు నిప్పు పెట్టినట్టు అధికారవర్గాలు నేడు ఇక్కడికి అందిన సమాచారం తెల్పుతున్నది.

రామబ్రహ్మం నివరణ

తెలంగాణా ఎన్.జి.ఓలు ఉపాధ్యాయులు, నలుగవ తరగతి ఉద్యోగులు, పంచాయితీ రాజ్ ఉద్యోగులు వి. ఎల్, డబ్లులు గ్రామసేవకులు, కల్చరల్ అసిస్టెంట్స్, లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టర్స్ పెట్రోల్ అసిస్టెంట్స్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా ప్రాంతం ఉద్యోగులు నేడు సమ్మెలో పాల్గొన్నట్లు తెలంగాణా ఉద్యోగుల సంఘాల, యూనియన్ల సంయుక్తమండలి కన్వీనర్ శ్రీ పి, రామబ్రహ్మం వివరించారు.

తాలూకాలు, జిల్లాల కేంద్ర పట్టణాల నుంచి వచ్చిన వార్తలు సమ్మె సంపూర్ణ విజయం పొందినట్టు తెలుపుతున్నదని ఆయన చెప్పారు. జంటనగరాలలో తెలంగాణా సిబ్బంది మొత్తం సమ్మె చేసింది. హైదరాబాద్ ఇంజనీర్స్ ఆఫీసు డివిజన్‌లో వి నన్‌గెజిటెడ్ ఉద్యోగులుకూడా సమ్మెలో పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.

తెలంగాణా ఉద్యోగుల ఇబ్బందుల మూలంగా ఉత్పన్నమైన పరిస్థితి తీవ్రతను పార్లమెంటు దృష్టికి తీసుకురావాలని కోరుతూ ఆయన పార్లమెంటు సభ్యులకు టెలిగ్రాంలు పంపారు.

రేపటి నుంచి మామూలుగా పనిలోకి వెళ్ళాలని ఆయన తెలంగాణా ఉద్యోగులను కోరారు.

"ప్రధాని ప్రకటన అసంతృప్తికరం"

నలుగురు తెలంగాణా కాంగ్రెస్‌వాదుల విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 15— కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ కె. ఎస్, నారాయణ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు ఎస్.ఆర్. వెంకటేశం, పి.సి.సి. కార్యవర్గ సభ్యులు శ్రీ నారాయణ, శ్రీ వై.ఎన్. రావు ప్రధాని ప్రకటన తెలంగాణా ప్రజల కోరికలను తీర్చలేదిగా వున్నట్టు పేర్కొన్నారు.

నేడు జరుగనున్న పోరాటదినాన్ని జయప్రదం చేయాలని వారు ప్రజలకు, వ్యాపారులకు సినిమాహాలులవారికి విజ్ఞప్తి చేశారు.

ప్రయివేటు కళాశాలల్లో పాలు

లెక్కింపుకు కమిటీని నియమించే సూచన

హరిద్వార్, ఏప్రిల్ 15— దేశంలోని ప్రయివేటు కళాశాలలలోని పాల లెక్కింపుకు ఉపసంఘాన్ని నియమించాలని కేంద్రా విద్యా మంత్రిత్వశాఖ సంకల్పించినట్టు తెలియవచ్చింది.

విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్‌లతో సంప్రతించినమీదట కమిటీని నియమించడం జరుగగలదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు తెలిపారు.

గోధుమ మండలం

కేంద్రమంత్రివర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15— ఉత్తరాది గోధుమ మండలాన్ని మరింతగా పెంచాలని కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

రాబోయే పంటకాలానికి పంజాబ్‌లోని వ్యవసాయ ఉత్పత్తుల ధరలపై కమిషన్ చేసిన సిఫారసులను కేంద్ర మంత్రివర్గం పరిశీలించింది.

రైల్వే స్లీపర్‌కు నిప్పు

వరంగల్లు జిల్లాలో ఆందోళనకారుల చర్య

హైదరాబాద్, ఏప్రిల్ 15— వరంగల్లు జిల్లాలోని ఉప్పుగూడా–గుంటూడు స్టేషనుల మధ్య రైల్వే సమీపాన తెలంగాణా ఆందోళనకారులు నిప్పుపెట్టినట్టు రైల్వే పోలీసు అధికారులు తెలియజేశారు. ఈ మంటలను రైల్వే పోలీసులు ఆర్పివేశారు. రైళ్ళరాకపోకలకు ఎట్టి అంతరాయం కలుగలేదు.

నిజామాబాద్ జిల్లా గ్రామంలో కాల్పులపై దర్యాప్తు ప్రారంభం

నిజామాబాద్, ఏప్రిల్ 15— నిజామాబాద్ జిల్లా గ్రామంలో మొన్న జరిగిన పోలీసు కాల్పులపై సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు దర్యాప్తు ప్రారంభించినట్టు ఒక అధికార సమాచారం తెలుపుతున్నది.

జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్ అదనపుదిశాలలో మూర్తాన్ గ్రామం చేరారు.

గాయాలతో ఆస్పత్రిలో చేర్పబడిన ముగురి స్థితి మెరుగుగా వున్నట్టు తెలుస్తున్నది.

సూయెజ్ ప్రాంతంలో తిరిగి భీషణ సమరం

విమానయుద్ధంలో ఇజ్రాయెల్ జెట్ కూల్చివేత : మిగ్ విమానాన్ని ధ్వంసం చేసినట్టు టెల్‌అవీవ్ వెల్లడి

కయిరో, ఏప్రిల్ 15— సూయెజ్ కాల్వమీదుగా ఇజ్రాయెల్, అరబ్ రిపబ్లిక్ దళాలు నిన్న సాయంత్రం కాల్పులు జరుపుకున్నట్లు కయిరో రేడియో తెలియజేసింది.

ఎకర్ లేవు, సూయెజ్, కాలిఫ్, ఇస్మాలియా ప్రాంతాలపై ఇజ్రాయెల్ సేనలు ముందుగా కాల్పులు జరిపినట్టు అప్రకటనలో పేర్కొన్నారు.

ఈ కాల్పులు దాదాపు 30 నిమిషాలసేపు జరిగాయి.

పరిస్థితి పరిశీలకులు జోక్యంచేసుకొన్న పలితంగా నిన్న సాయంత్రం ఇజ్రాయెల్ కాల్పులు విరమించి, ఆ తర్వాత కొద్ది సేపటికి తిరిగి కాల్పులు ప్రారంభించినట్టు కయిరో రేడియో వెల్లడించింది.

ఈ స

గాంధీజీ కుమారుడు శ్రీ రామదాస్ నిర్యాణం

బొంబాయిలో

బొంబాయి, ఏప్రిల్ 15— మహాత్మా గాంధి కుమారుడు శ్రీ రామదాస్ గాంధి సోమవారం అర్ధరాత్రి బొంబాయిలో మరణించారు.

ఆయన వయస్సు 70 సంవత్సరాలు.

గత మూడు వారాలుగా ఆయన వద్ద శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్నారు.

ఆయనకు భార్య. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

జీవిత విశేషాలు

జోహన్స్‌బర్గ్‌లో 1893 మే నాలుగవ తేదీ జన్మించిన శ్రీ రామదాస్‌గాంధి తన 24 వ ఏట తన తల్లి దండ్రులకు వీడ్కోలు చెప్పి తిరిగి దక్షిణ ఆఫ్రికా వెళ్ళాలన్న ఉద్దేశంతో భారతదేశం వచ్చారు.

ఆయితే ఆయన తిరిగి వెళ్ళలేక పోయారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.

తంపొరన్ సత్యాగ్రహంలో పాల్గొని జైలు అయారు. జైలులో "ఎ" తరగతి సౌకర్యాలు కల్పించినప్పటికి తిరస్కరించి తాను నాయకత్వం వహించిన వలంటీర్లతో పాటు "బి" తరగతి సౌకర్యాలనే స్వీకరించారు.

ఒకసారి ఆయన తన దోపీ తీసివేయడానికి నిరాకరించి నిర్బంధానికి గురిఅయారు.

దక్షిణాఫ్రికాలో వుండగా ఆయన 14వ యేటనే కారాగార వాసం అనుభవించారు.

కొంతకాలం "నవజీవన్" వారపత్రిక సంపాదకులుగా వున్నారు. సర్దార్ పటేల్ స్థాపించిన బార్డోలీ ఆశ్రమం మేనేజరుగా వ్యవహరించారు.

జాతీయ కంపెనీలో 1941లో ఉద్యోగిగా చేరి, 1952 వరకు పనిచేశారు. అప్పటినుంచి ఆయన తండ్రి స్థాపించిన సేవాగ్రామంలో వుంటున్నారు.

"జీవితస్మృతులు" అనే పేరుతో ఆయన స్వీయచరిత్ర రచించారు. గుజరాతి భాషలో దానికి అనువాదాలు వెలువడినాయి.

పార్లమెంటు వద్ద ఎస్.ఎస్.పి. సభ్యుల "ధరణ"

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15— రెండు సంవత్సరాల క్రితం హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఇంటిముందు సత్యాగ్రహం జరిపిన ప్రత్యేక పోలీసులు 1500 మందిని ప్రతీకార చర్యలకు గురిచేసినందుకు నిరసన మాత్రకంగా సంయుక్త సోషలిస్టు సభ్యులు శ్రీ గణానంద తాకూర్, కిశోరీసింగ్ పార్లమెంటు భవనం వద్ద "ధరణ" ప్రారంభించారు.

రెండు రోజులపాటు "ధరణ" సాగించనున్న వీరు అందోళన సందర్భంలో అరెస్టు అయిన పోలీసులకు న్యాయం కలిగించాలని వారిపై క్రిమినల్ కేసులను ఉపసంహరించుకోవాలని, భోస్లా కమిషన్ విధానాలు అమలు పూర్తిగా అమలు పరచాలని కోరుతున్నారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఏప్రిల్ 15— అఖిలభారత కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా నియమితులైన శ్రీ పి వెంకటసుబ్బయ్య రేపు ఇక్కడికి వస్తారు. ఆయన ఇక్కడనుంచి కర్నూలు వెళతారు.

ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష నివారణకు వ్యయం పరిమితి

14 కోట్లకు పెంచడానికి కేంద్రం అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15— ఆంధ్ర ప్రదేశ్‌లో 1968-69 లో దుర్భిక్ష నివారణ వ్యయం పరిమితిని 14 కోట్లకు పెంచడానికి కేంద్రం అంగీకరించినట్టు శ్రీ ఈశ్వరరెడ్డి ప్రశ్నకు సమాధానం చెబుతూ లోకసభకు ఉపప్రధాని వెల్లడించారు.

ఈ పరిమితిని మొదట 12.55 కోట్లుగా నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం 18 కోట్లకు పెంచాలని కోరింది. ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ వరకు దుర్భిక్ష నివారణ వ్యయాన్ని రెండుకోట్ల పరిమితివరకు పెంచుకొనడానికి కేంద్రం అంగీకరించింది.

డాక్టర్ అంబేద్కర్‌కు ప్రముఖుల శ్రద్ధాంజలి

ఢిల్లీ పార్లమెంటు భవనంలో జరిగిన సభలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15— డాక్టర్ అంబేద్కర్ 78 వ జన్మదినం పందర్భంగా నిన్న పార్లమెంటు భవనంలో జరిగిన ఒక సభలో పలువురు ప్రముఖులు ఆయన స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

లోకసభ స్పీకరు శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పలువురు పార్లమెంటేరియన్లు డాక్టర్ అంబేద్కర్‌ను భారత రాజ్యాంగ నిర్మాతలలో ఒకరుగా, గొప్ప దేశభక్తుడు, ప్రజాస్వామ్యవాది, దళిత జాతుల ఎదుకుడుగా అభివర్ణించారు.

కొందరు మత నేతాధిపతులు అస్పృశ్యతను గురించి అసందర్భమైన ప్రకటనలు చేస్తున్న ఈరోజులలో డాక్టర్ అంబేద్కర్ జన్మదినోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యం వున్నదని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నిన్న పాయంత్రం అంబేద్కర్ జయంతి సమారోహ సమితి ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పలువురు వక్తలు ఆయనకు నివాళులర్పించారు.

మిడ్నపూర్ లోకసభ ఉపఎన్నిక

శ్రీ కృష్ణమీనన్ పోటీ

కలకత్తా, ఏప్రిల్ 15 — మిడ్నపూర్ సిటీ పార్లమెంటు ఉపఎన్నికలో రేపు తాను నామినేషన్ పత్రాలను దాఖలుచేయగలనని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నే దిక్కడ వెల్లడించారు.

బంగ్లా కాంగ్రెసు సభ్యుడు పదిన్‌మైతి మృతివలన ఉపఎన్నిక జరగవలసి వచ్చింది. వచ్చే నెల 11 వ తేదీన ఎన్నిక జరగగలదు. శ్రీ కృష్ణమీనన్ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారు. ఆయనను ఐక్యసంఘటన సమర్థిస్తుంది.

శ్రీ కృష్ణమీనన్ నేడు ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీని, ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసును కలుసుకున్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు

హైదరాబాద్, ఏప్రిల్ 15— తెలంగాణా సమస్యపై ప్రధాని ప్రత్యేకంగా ఆహ్వానించిన తెలంగాణా నాయకులలో మితవాద నాయకుడు, అసెంబ్లీ సభ్యుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు కూడా వున్నారు.

కాలజ్ఞానతత్త్వాలు — 4

"అన్ని సారములలో ఏ సారము గొప్పది, బ్రహ్మంగారూ ?"
"అన్ని సారములలో తాత్పారం గొప్పది, సిద్దయ్యగారూ !"

అస్సాం పునర్వ్యవస్థీకరణ

లోకసభలో తిరిగి బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15— ఓడిపోయిన బిల్లును తిరిగి అదే సమావేశంలో ప్రవేశపెట్టడానికి అవరోధంగా వున్న నిబంధనను రద్దుచేసిన తరువాత అస్సాం పునర్వ్యవస్థీకరణకు ఉద్దేశించిన రాజ్యాంగం సవరణ బిల్లుపై నేడు లోకసభలో చర్చ ప్రారంభమైంది.

రాజ్యాంగం 23 వ సవరణ బిల్లును కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రతిపాదించారు. ఇంతకుపూర్వం సభా కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన 388వ నిబంధనను రద్దుచేశారు. అస్సాం సమగ్రతను పరిరక్షిస్తూ కొన్ని వ్యవహారాలలో సర్వత్ర ప్రాంతాలలోని గిరిజనులకు స్వతంత్ర ప్రతిపత్తి నివ్వడం ఈ బిల్లు లక్ష్యమని శ్రీ చవాన్ అన్నారు.

హెచ్చు సంఖ్యలో చిన్న రాష్ట్రాలు వుండడం ప్రభుత్వం అభిమతంకాదని శ్రీ చవాన్ అన్నారు.

ఇతర రాష్ట్రాలలో కూడా ఇటి ఉప రాష్ట్రాల ఏర్పాటుకు శ్రీ మధులిమాయి ప్రతిపాదించిన సవరణను శ్రీ చవాన్ వ్యతిరేకించారు. ఇట్టి చర్య దేశవిచ్ఛిత్తికి నాంది కాగలదని శ్రీ చవాన్ హెచ్చరించారు. అయితే, అస్సాం సమస్య వేరని ఆయన అన్నారు.

భారతీయ ఆహారసంస్థ వ్యాపారం

825 కోట్ల మేరకు వుండవచ్చునట

న్యూఢిల్లీ ఏప్రిల్ 15— భారతీయ ఆహారసంస్థ 1969-70 ఆర్థిక సంవత్సరంలో 825 కోట్లు విలువగల దేశ, విదేశీయ ఆహారధాన్యాలతో తన బాధ్యతలు నిర్వర్తించ గలదు.

ఈ సంస్థకు ప్రారంభనిల్వలు 35 కోట్ల టన్నులుకాగా అంత్య నిలవలు 50 లక్షల టన్నులు వుంటాయి

ఆంధ్రప్రదేశ్, అస్సాం, తమిళనాడు, మైసూర్‌లతోసహా హెచ్చు రాష్ట్రాలలో ధాన్యం వ్యాపారం చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హరియానాలతోసహా ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి మరికొన్ని రకం ఆహారధాన్యాలను కొనుగోలు చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి కాయధాన్యాలను భారతీయ ఆహార సంస్థ కొంటుంది.

కేంద్రం నిర్ధారించిన కోటాలకు అనుగుణంగా దిగుమతి చేసుకొన్న ధాన్యాలను రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది.

పూరీవద్ద అగ్నిప్రమాదంలో ముగురి మృతి

కటక్, ఏప్రిల్ 15— పూరీ జిల్లా హెరాపాహిగ్రామంలో ఇటీవల జరిగిన ఒక అగ్నిప్రమాదంలో ఇద్దరు స్త్రీలతో సహా మొత్తం ముగ్గురు వ్యక్తులు మృతి చెందినట్లు ఇక్కడకు అందిన వార్త తెలుపుతున్నది.

ప్రమాదారం అందిన వెంటనే పూరీ నుంచి అగ్నిమాపకదళాలు వెంటనే వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చినట్లు వార్తలు తెలుపుతున్నవి.

అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియలేదు.

నాసిక్ ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

నాసిక్, ఏప్రిల్ 15— నాసిక్ సిటీ విధాన సభనియోజకవర్గంనుంచి మహారాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. కె. వావరే ఎన్నికైనారు. ఈయనతో పోటీచేసిన ఇద్దరు స్వతంత్రులలో ఒకరైన జనతా అభ్యర్థి శ్రీ డి. కాంబే ధరావతు కోల్పోయారు.

పెరుమాళ్ కమిటీ సభ్యునిపై ఒత్తిడి

ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ లోకసభలో శ్రీ గోవిందమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15— అస్పృశ్యత గురించి పరిశీలన జరిపిన ఎలయా పెరుమాళ్ కమిటీలోని ఒక సభ్యుని, అసమ్మతి పత్రం దాఖలు చేయాలని ప్రభుత్వం ఒత్తిడి తెచ్చినట్టు వచ్చిన ఆరోపణలను లోకసభలో న్యాయ, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ ఖండించారు.

కమిటీ సభ్యుడు అచ్యుతన్ మొదట కమిటీ నివేదికకు అనుకూలంగా వున్నప్పటికి, ప్రభుత్వం అసమ్మతి పత్రం ఇవ్వాలని ఆయనను ఒత్తిడిచేసినట్టు జన సంఘ్ సభ్యుడు శ్రీ యజ్ఞదత్‌శర్మ ఆరోపించారు.

శ్రీ అచ్యుతన్‌కు సంబంధించిన ఒక సంస్థకు ఐదురూపాయల గ్రాంటు ఇచ్చినట్టు వచ్చిన ఆరోపణను కూడా శ్రీ గోవిందమీనన్ తిరస్కరించారు.

ఈ అసమ్మతి పత్రాన్ని నివేదికలో చేర్చలేదని, అందువల్ల ప్రభుత్వం సభ్యులకు వేరే సప్లయి చేసిందని ఆయన అన్నారు.

కమిటీ నివేదికలో పేర్కొన్నట్టు ఢిల్లీ గ్రామంలో ఒక బ్రాహ్మణుని పొలంలో నుంచి నడిచి వెళ్ళిన హరిజనునికి రూపాయి జరిమానా వేసిన విషయం నిజమేనా అని ఒకసభ్యుడు అడిగాడు.

ఇందుకు సంబంధించిన వివిధ కథనాలతోసహా కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనిమంత్రిచెప్పారు, తమమంత్రిత్వ శాఖ పద్దులపై చర్చలలో సభ్యులకు సమాచారం తెలియడానికి నివేదికను సభముందు వుంచడం జరిగిందని ఆయన చెప్పారు.

అంతకు ముందు శ్రీ శర్మ ప్రశ్నకు ఉపమంత్రి శ్రీ మహమ్మద్ యూసఫ్ సమాధానం చెబుతూ, కమిటీ నివేదికలో వెల్లడించిన అంశాలను మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఖండించినట్టు చెప్పారు. తమిళనాడు ఇంకా ఎట్టి వ్యాఖ్య పంపలేదు.

ప్రభుత్వం, మంత్రులు హరిజనుల సముద్ధరణకు శ్రద్ధతో ఎని చేయడంలేదని స్వామి బ్రహ్మానందం ఆరోపించినప్పుడు మంత్రి సమాధానం చెప్పకపోవడంతో సభలో కొద్దిపాటి ఉద్రిక్తత పొడసూపింది.

హరిజనులను తమ ఇళ్ళలో వంటచేయడానికి వినియోగించుకోవాలని ఆయన మంత్రులను సవాలుచేశారు. అప్పుడే వారి ఆశయాల మీద నమ్మకం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం హరిజనులకు భూములు ఇవ్వడంలేదని, అయితే దానిని కిట్టుగుంజడానికి ఒక సాధనంగా వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు.

దీనికి మంత్రి సమాధానం చెప్పలేదు. పలువురు జనసంఘసభ్యులు మంత్రి పొసంవద్ద తీవ్రనిరసన తెలిపారు, స్వామి ప్రశ్నకు సమాధానం చెప్పాలని వారు కోరారు.

వారి నినాదాలను గర్జించి, మంత్రులపై తీవ్ర ఆరోపణలు చేస్తున్న విధానాన్ని నిరసించినరైల్వేల మంత్రి శ్రీ రామ్ సుభగ్‌సింగ్‌తో జనసంఘ్ సభ్యులు కొంత ఘర్షణకు దిగారు.

స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి కలుగజేసుకొని సభలో ప్రశాంతతను పునరుద్ధరించారు.

అంతర్వర్ణ వివాహాలు

అస్పృశ్యత నివారణకు హరిజనులకు, సవర్ణ హిందువులకు మధ్య వివాహాలను జరిపించాలని జనసంఘ్ సభ్యులు శ్రీ కద్వాయీ, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి సూచించారు.

మంత్రి ఈ సలహా బాగున్నదని అంగీకరించారు కాని, హరిజనబాలికను పెళ్ళి చేసుకొనవలసిందిగా ప్రభుత్వం నిర్బంధించజాలదని అన్నారు.

అటువంటి వివాహాలకు గుర్తింపు ఇవ్వడానికి చట్టంమాత్రం చేయగలమని ఆయన చెప్పారు.

అసియా, దూరప్రాచ్య ఆర్థిక సంస్థ సమావేశం ప్రారంభం

సింగపూర్, ఏప్రిల్ 15— అసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘం సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది. రెండు వారాలపాటు జరిగే ఈ సమావేశానికి 30 దేశాలకు చెందిన రెండు వందలమంది ప్రతినిధులు, ఇతర దేశాలు, అంతర్జాతీయ సహాయ సంస్థల పరిశీలకులు హాజరౌతున్నారు.

ఈ మహాసభను సింగపూర్ ప్రెసిడెంట్ యూసఫ్‌బిన్ ఇషాక్ ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకారం పట్లప్రపంచంలో నూతన దృక్పథం ఏర్పడినదని అన్నారు.

ప్రపంచ శాంతి పురోభివృద్ధికి అంతర్జాతీయ సహకారం అవసరమని ఎశీప్ సభ్యులు గుర్తిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమ ఆసియాలో శాంతిస్థాపన సమస్య

నాల్గు అగ్రరాజ్యాల ప్రతినిధుల చర్చలు

న్యూయార్క్, ఏప్రిల్ 15— సూయెజ్ కాల్వ ప్రాంతంలో తిరిగి పోరాటం జరిగిన వన్న వార్తల దృష్ట్యా పశ్చిమ ఆసియాలో శాంతి సాధనకు నాల్గు అగ్ర రాజ్యాల ప్రతినిధులు తిరిగి చర్చలు ప్రారంభించారు.

సమితిలోని అమెరికా, రష్యా, ఫ్రాన్సు ప్రతినిధులు నిన్న బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కరడన్ ఇంటిలో సమావేశమైనారు.

ఈ సమావేశానికి ముందు ఈ నల్గురు ప్రతినిధులు జోర్డాన్ రాజు హుసేన్‌నను కలుసుకొన్నారు.

జోర్డాన్ రాజు హుసేన్ గత శనివారం నాడు ఫ్రెంచి రాయబారి అర్కండ్ బెలార్డు తోచర్చలు జరిపారు, ఆయన వచ్చే శుక్రవారం న్యూయార్క్‌నుంచి బయలుదేరడానికిముందు అమెరికా, రష్యా, బ్రిటన్ ప్రతినిధులను కూడా కలుసుకుంటారు.

నిన్న రాత్రి ప్రారంభమైన నాల్గు అగ్ర రాజ్యాల ప్రతినిధుల సమావేశంలో 1967 భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానం ప్రాతిపదికపై రూపొందించిన అజెండాను చర్చిస్తారు.

విదేశాల నుంచి 75 పైరు కోత యంత్రాల దిగుమతి

భారత ప్రభుత్వంచే అనుమతి మంజూరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 — రష్యా, తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీ, జపాన్, డెన్మార్క్‌నుంచి 75 పైరుకోయు యంత్రాల దిగుమతిని భారత ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ విషయమై స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అర్డర్లు చేసింది.

వ్యవసాయక ఉత్పత్తి పెరుగుతున్న దృష్ట్యా వ్యవసాయక యంత్రాలలో అత్యాధునిక రకాలను పొందాలన్న భారతీయ కర్షకుల కోర్కె అంతకంతకు బలీయమౌతున్నది. అందుచేత అత్యవసరమైన కోర్కెలను దిగుమతుల్ద్వారా తీర్చడం జరుగుతున్నది.

పైరుకోత యంత్రాలతోపాటు విత్తనాలు జల్లే యంత్రాలు, కట్టలుకట్టే యంత్రాలను, తక్కువ ధర గల రెండు వందల పవర్ టిల్లర్లను ఇటలీ, పశ్చిమ జర్మనీ, అమెరికా నుంచి, అయిదు వందల ట్రాక్టర్లను తూర్పు జర్మనీ నుంచి దిగుమతి చేసుకొనడాన్ని మంజూరు చేయడం జరిగింది.

ఇటీవల రుమేనియా నుంచి 50 హెచ్. పి. రకం అయిదు వందల ట్రాక్టర్లను కూడా దిగుమతి చేసుకుంటున్నారు.

వ్యవసాయ ట్రాక్టర్ల నిమిత్తం 85 వంధల పైర్లు, ట్యూబుల దిగుమతిని కూడా అంగీకరించారు.

సంవత్సరానికి 65 వేల ట్రాక్టర్లు అత్యవసరమై వున్నదని వ్యవసాయశాఖ అంచనావల్ల తేలింది.

పాకిస్తాన్‌కు రష్యన్ "మిగ్" విమానాలు

బ్రిటిష్ పత్రిక వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 — పాకిస్తాన్ వైమానిక దళానికి రష్యాయుద్ధవిమానాలను, బాంబర్లను త్వరలో సరఫరా చేయనున్నట్టు "ఫ్లైట్ ఇంటర్నేషనల్" అనే బ్రిటిష్ పత్రిక నిన్న వెల్లడించింది.

తమకు మరికొన్ని విమానాలను సరఫరా చేయవలసిందిగా చైనా కూడా పాకిస్తాన్ కోరింది. చైనా ఈవరకే మిగ్-19 విమానాలను పాకిస్తాన్‌కు సరఫరా చేసింది.

పాకిస్తాన్‌కు సోవియెట్ యూనియన్ నూరు మిగ్ 19-విమానాలు 60 నుంచి 70 మిగ్-21 విమానాలు సరఫరాచేయవచ్చునని ఆ పత్రిక వెల్లడించింది. చైనానుంచి కొనుగోలుచేసిన మిగ్-19 విమానాలకు అవసరంకాగల విడిభాగాలను కూడా రష్యా అందచేస్తుంది.

లాటరీలో రెండున్నర లక్షల బహుమతి

బొంబాయిలోని "కెమిస్టు" అదృష్టం

బొంబాయి, ఏప్రిల్ 15— మహారాష్ట్ర ప్రభుత్వంలాటరీ ఎస్కిమిది బహుమతులలోను రెండు బహుమతులను గెలుచుకున్న ఒక కెమిస్టు ఎస్. జె. కొఠారికి, ముగ్గురు సభ్యులుగల "సిండికేట్"కు చెరి రెండున్నరలక్షలు లభించాయి.

వీరికి సి., బి. వరుసలలో ఈ బహుమతులు వచ్చాయి.

పూనాకు చెందిన శ్రీ విశ్వనాథ దిద్దేకి లక్ష రూపాయలు బహుమతి లభించింది.

పళని దేవాలయం పంచామృతం

సుంకం విధించబోమని లోకసభలో మూర్తి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15- దక్షిణ ఇండియాలోని "పళని" దేవాలయం వద్ద భక్తులకు లభించే "పంచామృతం" అది ఏ రూపంలో వున్నప్పటికి దానిపై సుంకం విధింపు జరగబోదని లోకసభలో ఉపప్రధాని శ్రీ మూర్తిదేశాయ్ చెప్పారు.

ఈ విషయమై శ్రీ చిత్తబసు ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ప్రసాదం (పంచామృతం) ఏ రూపంలో, ఏ విధంగా వున్నప్పటికి దానిపై ఎక్సయిజ్ సుంకం విధించబోమని తెలుపుతూ మార్చి 26 వ తేదీన పత్రికా ప్రకటన చేసినట్లు, ఏప్రిల్ మూడున మినహాయింపు నోటిఫికేషన్ చేసినట్టు ఆయన తెలిపారు.

విచ్ఛిన్న ధోరణులపట్ల కమ్యూనిస్టుపార్టి ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15— కొన్ని రాష్ట్రాలలో "విచ్ఛిన్న ధోరణులు, జాతీయ దురహంకార ఆందోళనలు" పెడుగుదలపట్ల కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తన తీవ్ర ఆందోళనను తెలియజేసింది

ఎనిమిది రోజులుగా జరిగి గత శనివారంతో ముగిసిన సమితి సమావేశంలో ఆమోదించిన ఆ తీర్మానాన్ని నిన్న పత్రికలకు విడుదల చేశారు.

మదురైలో ఇటీవల జరిగిన స్కూటర్ల దొంగతనాల సందర్భంలో ముగ్గురు విద్యార్థులను పోలీసులు అరెస్టుచేశారు.

మద్రాసు గోడౌన్‌లో అగ్నిప్రమాదం

మద్రాసు, ఏప్రిల్ 15— నిన్న ఇక్కడ ఒక ట్రాన్సుపోర్టు కంపెనీ గోడౌన్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. పన్నెండు అగ్నిమాపకదళాలు హుటాహుటిని వచ్చి మంటలను ఆర్పివేసేటప్పటికి నేటి ఉదయం కూడా పొగలు గ్రక్కుతూ నిప్పు రగుల్కొంటూనే వున్నది.

నిన్న అగ్నిమాపక దళం దినోత్సవం. కాని, ఇటీవలి కాలంలో ఎన్నడూ జరగనంత అగ్నిప్రమాదం సంభవించడంతో మద్రాసు ఫైర్ సర్వీసుల పేరుకలకు అంతరాయం కలిగింది. అయితే, ఈ ప్రమాదంలో ప్రాణనష్టం లేకపోవడం అదృష్టం.

గోడౌన్‌లో నిల్వవున్న వస్తువులో కెమికల్స్, పైర్లు వున్నాయి.

నగరంలో నీటికొరత వున్నందువల్ల మంటలు ఆర్పడంలో ఫైర్ సర్వీసువారు ఇబ్బందులు ఎదవలసి వచ్చింది. వారు దగ్గరలోనేవున్న ఒకఅలయం చెరువునుంచి నీటిని తోడి మంటలను అదుపులో పెట్టారు.

మద్రాసు, తిరువినగరాల మధ్య ఏప్రిల్ 17 వ తేదీ నుంచి డబుల్‌డెకర్ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు ప్రారంభమవుతుంది.

వివిధ ప్రాంతాలలో భూకంపం

పూనా కేంద్ర పరిశోధక సంస్థ వివరణ

పూనా, ఏప్రిల్ 15— భారత ద్వీపకల్పంలోని వివిధ ప్రాంతాలలో మొన్న రాత్రి సంభవించిన భూకంపం కేంద్రస్థానం ఉత్తరంగా 17.5 డిగ్రీల ప్రస్తావక్షాంశం (లాటిట్యూడ్) లోను, తూర్పుగా 80.5 డిగ్రీల దీర్ఘక్షాంశం (లాంగిట్యూడ్)లోను, విజయవాడకు దాదాపు 120 కిలోమీటర్ల దూరంలో ఏర్పడినట్టు స్థానిక కేంద్ర పరిశోధక సంస్థ నుంచి అధికారయుతంగా వెల్లడైంది.

కొద్దిపాటి క్షణమాత్రమే వున్నట్టుచెప్పబడుతున్న ఈభూకంపం రిచటర్ స్కేలుపై 6.5 స్థాయిలో వున్నదని, లోతు దాదాపు ముప్పై కిలోమీటర్లవరకు వుండవచ్చునని, ఇది ఉద్భవించిన సమయం భారతీయ కాలమానం ప్రకారం మొన్నరాత్రి 8.55 గంటలని తెలుస్తున్నది.

హైదరాబాద్‌లోని జాతీయ భూ భౌతిక పరిశోధక సంస్థ కథనం

హైదరాబాద్, ఏప్రిల్ 15— మొన్న రాత్రి తీవ్ర భూకంపం అనంతరం సంభవించిన 24 ప్రకంపనలతోపాటు స్వల్ప కంపనాలను కూడా జాతీయ భూభౌతిక పరిశోధక సంస్థ విన్న ఉదయం తొమ్మిది గంటలవరకు రికార్డు చేసినట్టు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ స్వల్ప కంపనాలు భూగర్భంలో పద్దు బాటుకు సంబంధించినవని, "త్వరలోనే ఇవి సమసిపోతాయని" కూడా ఈ ప్రకటనలో తెలిపారు.

భూకంపాల గురించిన వెనుకటి చరిత్రను ప్రస్తావిస్తూ, గత సంవత్సరం జులై 30వ తేదీన భద్రాచలంలో ఇట్టి భూకంపం సంభవించిందని, అయితే దాని తీవ్రత ఇంతగా లేదని ప్రకటించారు.

గోదావరిలోయ సాంకేతికంగా కల్లోలిత ప్రాంతం. విపరీతమైన వేడి తరంగాలకు విస్తృత పరిధిలో వ్యతిరేక ఆకర్షణ శక్తి నియమమని ఈసంస్థ సర్వేవల్ల వెల్లడైంది. ఈ భూకంపనకు కేంద్రస్థానం దిగువ, ఎగువ గొండ్వానా, పరివర ప్రాంతాలలో వున్నట్టు తెలుస్తున్నది.

కొత్తగూడెంలో

కొత్తగూడెం విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రం యంత్రాలు ఈ సందర్భంగా చెక్కు చెదరలేదు, సింగరేణి బొగ్గు గనులు కూడా ఎట్టి నష్టానికి లోను కాలేదు. కొత్తగూడెంలో స్టేట్ బ్యాంకు భవనంతో పాటు మరి పెక్కు భవనాల గోడలు దెబ్బతిన్నాయి.

విజయవాడ, దాని చుట్టు ప్రక్కలగల గిరి ఏలూరు, మంగళగిరి, గుంటూరులలో వృద్ధులు తాము ఇట్టి తీవ్ర భూకంపాన్ని మునుపెన్నడూ చూచి వుండలేదనితెలియజేశారు.

హైదరాబాద్ నగరంలో ఒగ పాతగోడ కూలడం, దాదాపు ఒకగంటపాటు లాలీ బహదూర్ స్టేడియం వద్ద జరుగుతున్న జైసాకి మేలా, కమాల్‌యార్ జంగ్ దేవిడి వద్ద ఏర్పాటైన పతివిషయక సమ్మేళనం విద్యుచ్ఛక్తి సరఫరా సంపూర్ణంగా నిలిచిపోవడం వల్ల ఆగడం మినహా మరెవ్విధమైన నష్టాలు గురించిన సమాచారం తెలియరాలేదు. భీతావహులై పరుగెత్తుతున్న సందర్భంగా గాయపడిన వారిని నగరం ఆస్పత్రులలో బొటుపేషంటుగా చేర్చుకొనడం జరిగింది.

విశాఖపట్నంలో

విశాఖపట్నం, ఏప్రిల్ 15— మొన్న రాత్రి 8.55 లకు విశాఖపట్నంలో స్వల్ప భూకంపం సంభవించింది. ఈ ప్రకంపనలు మూడు సెకండ్లపాటు వున్నాయి. ఇవి స్వల్ప తీవ్రతను కల్గివున్నట్టు స్థానిక విమాన్రాశయంవద్దగల వాతావరణ పరిశోధక సంస్థ పేర్కొంటోంది. ఇక్కడ ఇండ్లకు పలువురు అటూ ఇటూ కొట్టుకున్నాయి, అయితే, ప్రాణనష్టమేమీ సంభవించలేదు.

రాజమండ్రిలో

హైదరాబాద్, ఏప్రిల్ 15— మొన్న రాత్రి దాదాపు 8.55 గంటలకు కాకినాడ, రాజమండ్రిలో భూకంపం సంభవించింది. కొన్ని సెకండ్లపాటు జరిగిన భూప్రకంపనలవల్ల ప్రజలు భీతావహులై ఇళ్ళనుంచి బయటకు వచ్చివేశారు.

రాజమండ్రిలో దాదాపు మూడు సెకండ్లపాటు కలిగిన భూకంపం సందర్భంగా నష్టాన్ని సూచించే ఎట్టి సమాచారం అందలేదు.

మధిరలో

మధిర, ఏప్రిల్ 15— మధిర చుట్టుపట్ల ప్రాంతాలలో కూడా మొన్న రాత్రి 8.55 గంటలకు పెద్ద ధ్వనితో భూమి కంపించింది. ఆ ధ్వనికి ఇండ్లలో వున్న ప్రజలు భీతావహులై బయటకు వచ్చారు.

మధిర పట్టణంలో ఇట్టి ప్రకంపనలకు 18 సంవత్సరాల వయస్సుగల బాలునికి అమ్మా అంటూ కేకవేసిన తడువరి మతిభ్రమణం వచ్చింది.

చుట్టుప్రక్కల గ్రామాలలో గోడలు పడిపోయాయి. అయితే ప్రాణహాని సంభవించలేదు.

కొయినా ప్రాంతంలో

బొంబాయి, ఏప్రిల్ 15— కొయినా ప్రాంతంలో నిన్న రెండుసార్లు భూమి స్వల్పంగా కంపించినట్టు రికార్డు అయిందని పోలీసు వార్తలు తెలుపుతున్నవి.

ప్రాణనష్టంగాని, ఆస్తినష్టంగాని జరుగలేదు.

శ్రీ రాజేంద్రబాబు డిటెన్షన్ వివాదం

హైకోర్టులో పిటిషన్ విచారణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15— క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 151 వ సెక్షను క్రింద న్యాయవాది శ్రీ రాజేంద్రబాబును డిటెన్షన్‌లో వుంచడాన్ని సవాలుచేస్తూ అడ్వకేట్ శ్రీ జీవన్ రెడ్డి దాఖలుచేసిన హెబియస్ కార్పస్ దరఖాస్తు విషయంలో రూల్ "విసి" ఉత్తరువును ఆరోచేయాలని విన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి జగన్మోహనరెడ్డి, న్యాయమూర్తి శ్రీ ఎ. సాంబశివరావు ఆదేశించారు.

శ్రీ రాజేంద్రబాబును డిటెయిన్ చేయడం చట్టవిరుద్ధమని, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 151వ సెక్షన్‌క్రింద నిర్బంధించిన వ్యక్తిని రిమాండ్‌లో వుంచడానికి మేజిస్ట్రేట్‌కు అధికారంలే

తూర్పు పాకిస్తాన్‌లో తుపాను బీభత్సం

ఢాకా, దాని పరిసర ప్రాంతాలలో 165 మంది మృతి, వెయ్యిమందికి దెబ్బలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15—

తూర్పు పాకిస్తాన్ రాజధాని ఢాకా, దాని పరిసర ప్రాంతాలలో నిన్న సంభవించిన పెను తుపానులో 165 మంది మరణించారని, వెయ్యిమందికి పైగా గాయపడినారని పాకిస్తాన్ రేడియో నేటి ఉదయం ప్రసారం చేసింది.

గంటకు 90 మైళ్ళ వేగంతో పెను గాలులు వీయడంతో చాలా ఇళ్ళు ధ్వంసమైనట్లు ఆ రేడియో పేర్కొన్నది.

ఢాకాకు, దాని సమీపంలోని పారిశ్రామిక ప్రాంతానికి విశేష నష్టం వాటిల్లినది. ఢాకాకు పడమటి కొండకు కిలోమీటర్ల దూరంలో వున్న ఒక్క దెమీపట్టణంలోనే ఈ తుపాను వల్ల వందమంది మరణించారు.

తుపాను బాధితులకు ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ సంతాప సందేశం పంపారు.

తూర్పు పాకిస్తాన్‌లో తీరం వెంబడి 1966 అక్టోబరులో సంభవించిన తుపానులో 850 మంది మరణించారు. 60 వేల ఇళ్ళు ధ్వంసమైనవి.

గోదావరిలో లాంచి మునక

ఇరువురి దుర్మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 15—9మంది ప్రయాణీకులతోవున్న ఒక లాంచీ గోదావరి నదిలో తాడిపత్రి - పైడిమెట్ట గ్రామాల మధ్య తలక్రిందులు కాగా ఇద్దరు మరణించినట్లు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం తెలుస్తున్నది.

రాజమండ్రినుంచి పోలవరంవైపు వెడుతున్న "రామతారకం" అనే ఈ లాంచీ విపరీతమైన అలల తాకిడికి మునిగిపోయింది.

లాంచిలో మొత్తం తొమ్మిదిమంది ప్రయాణీకులు వున్నారు. ఏడుగురు లాంచీ ఉద్యోగులున్నారు. ఏడుగురిని లాంచీ ఉద్యోగులు రక్షించగా మృతిచెందిన ఇద్దరు పురుషుల మృతదేహాలను తరువాత బయటకు తీశారు.

ఈశాన్య ప్రాంతం పునర్వ్యవస్థీకరణ

రక్షణ ప్రధానమైన ఉన్నతాధికార సంఘం నియమించాలని సూచన

కోహిమా, ఏప్రిల్ 15— నేఫా, నాగభూమి, మణిపూర్, త్రిపుర, అస్సాం మైదాన ప్రాంతాలు, కొండప్రాంతాలతో సహా మొత్తం ఈశాన్య ప్రాంతాన్ని పునర్వ్యవస్థీకరించడానికి ఉన్నతాధికారులగల రక్షణ ప్రధానమైన కమిటీని ఏర్పరచాలని జనసంఘం నాయకుడు శ్రీ జలరాజ్ దామధోక్ సూచించారు.

రక్షణ వ్యవహారాల పరిశీలనకు పాలనా సంస్కరణల సంఘం ఒక అధ్యయన బృందాన్ని నియమించింది. ప్రొఫెసర్ మధోక్ ఈ సంఘానికి సభ్యులు.

అవగాహన బృందం ఈ ప్రాంతంలో రెండు రోజులుపాటు పర్యటించడానికి రాగా యు.ఎన్. ఐ. వార్తా సంస్థ ప్రొఫెసర్ మధోక్‌తో ఇంటర్వ్యూ జరిపింది.

రక్షణ ప్రధానమైన ఉన్నతాధికార సంఘం దేశభద్రత రక్షణలను దృష్టిలో వుంచుకొని మొత్తం వ్యవస్థపై సమగ్రమైన విచారణకు సమర్పించాలని జనసంఘం నాయకులు అన్నారు.

రాజకీయపార్టీ నాయకుని హోదాలో శ్రీ మధోక్ మాట్లాడుతూ పార్లమెంటులో రెండవసారి అస్సాం పునర్వ్యవస్థీకరణ బిల్లును ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా విమర్శించారు.

అటువంటి తాత్కాలికమైన పడుబాట్లు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే సావకాశం కల్పించకుండా సమస్యను మరింత జటిలం చేయగలవని ఆయన పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు,

"ఎన్నికలు జరగాలన్న స్థానిక ప్రజల వాంఛితానికి మేము వ్యతిరేకులముకాము. సమస్యను తాత్కాలిక ధ్యేయంతో పరిష్కరించడం సుదూరమని మా దృఢవిశ్వాసం. నాగభూమిలో సమస్య ఒకరకమైనదిగా అయితే అవన్నీ ప్రాదేశిక సమగ్రతకు సంబంధించినవి.

"ఇతర ప్రాంతాల నుంచి కూడా దేశభద్రతకు సమానంగా ముప్పువుంది."

వత్తిడులకు లోబడి నాగభూమిలో విలక్షణమైన పద్ధతిని కేంద్రం అనుసరించి మొత్తం పరిస్థితినే క్లిష్టం చేసింది. ప్రభుత్వం క్రియాత్మక దృష్టితో సమస్యను చూడనేలేదని. చేసిన తప్పిదాన్ని సరిదిద్దుకొనడానికి ఇప్పుడు సమయం మించిపోయిందని శ్రీ మధోక్ విమర్శించారు.

నాగభూమిలో ఒక పాలనా వ్యవస్థ మణిపూర్‌లో మరొక వ్యవస్థ ఇతర ప్రాంతాలకు వేరొక వ్యవస్థ ఏర్పరచడం, పెద్ద తప్పు అని ఆయన విమర్శించారు.

"ఏదో ఒక ప్రాంతం ప్రజలను తృప్తి పరచాలని, లేదా మరొకరికి వ్యాయం చేకూర్చాలన్న ధోరణంవల్ల సమస్య కీడు కాక తప్పదని నేఫా, మణిపూర్, నాగభూమివంటి సరిహద్దు ప్రాంతాలకు ఒకే పద్ధతిని అనుసరించాలని ఆయన సూచించారు.

పెరంబూరు కోచ్‌ఫ్యాక్టరీలో

లక్ష్యంకాగల పరికరాలతో రెండు బ్రాడ్‌గేజ్ ఎయిర్‌కండిషన్డు పెట్టెలను నిర్మించడానికి సంకల్పించినట్లు మద్రాసు వార్త

రైలు పెట్టెకు నిప్పు

విజయవాడ సమీపాన

హైదరాబాద్, ఏప్రిల్ 14— సౌత్ సెంట్రల్ రైల్వేలో నిర్మల్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌లో ఎర్రుపాలెం—కొండపల్లి గోపవరంల మధ్య నేటి రాత్రి హైదరాబాద్-విజయవాడ ప్యాసెంజర్ రైలుకు చెందిన మూడవ తరగతి బోగీకి కొందరు దుండగులు నిప్పు పెట్టారు. వెంటనే బోగీని రైలు నుంచి విడదీయడం జరిగింది ఎవరూ గాయపడలేదు.

బోగీ పూర్తిగా దగ్ధమయింది.

హైదరాబాద్- విజయవాడలమధ్య అన్ని రైళ్ళను పోలీసులరక్షణతో నడుపుతున్నారు.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15— నేటి ఉదయం బోరబండ - విజయవాడ ప్యాసెంజర్ రైలుకు చెందిన ఖాళీగా వున్న ఎగువ తరగతి బోగీకి తెలంగాణా ఆందోళనకారులు నిప్పు పెట్టినట్టు అధికారరీత్యా తెలియవచ్చింది.

నిన్నరాత్రి, నేడు కూడా బోగీలకు నిప్పు పెట్టడానికి ఆందోళనకారులు యత్నించిన కారణంగా, అన్ని ప్యాసెంజర్ రైళ్ళకు రాత్రి పోలీసు దళం, రైల్వే రక్షణదళం రక్షణను సమకూర్చాలని రైల్వే అధికారులు నిర్ణయించారు.

తెలంగాణా ఆందోళన దినం

శాంతియుతంగా ముగిసినట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్-జనరల్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15— నేటి సాయంత్రం వరకు అందిన వార్తల ప్రకారం, ఎట్టి సంఘటనలు లేకుండానే "తెలంగాణా ఆందోళన దినం" ప్రశాంతంగా ముగిసినట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మారామయ్య నేడు తెలియజేశారు.

నిర్బంధంలో వున్న నాయకులతో శ్రీ చెన్నారెడ్డి చర్చలు

హైదరాబాద్, ఏప్రిల్ 15— తంజల్‌గుడా, ముషీరాబాద్ జైళ్ళలో ఉన్న తెలంగాణా ఉద్యమ నాయకులను కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి కలుసుకున్నారు.

నిర్బంధంలో వున్న శ్రీయుతులు అచ్యుతరెడ్డి, టి. అంజయ్య, సుధాకరరావు, మదన్ మోహన్, పకాల్లార్జున్‌లతో వీరు సంప్రతింపులు జరిపారు. ఢిల్లీ సంప్రతింపుల దృష్ట్యా సమస్య పరిష్కారానికి చేస్తున్న కృషిని వివరించారు.

శ్రీమల్లికార్జున్‌నువిరాహారదీక్షవిరమించవలసిందిగా శ్రీ చెన్నారెడ్డి విజ్ఞప్తిచేశారు.

శ్రీ మల్లికార్జున్ నిరశన దీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 15 — ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లికార్జున్ జైలులో ప్రారంభించిన నిరశన దీక్ష నేడు అయిదవ రోజుకు ప్రవేశించింది.

కె.వి. రంగారెడ్డి, లక్ష్మణ్, వెంగళరావు ప్రభృతులకు ప్రధాని ఆహ్వానం

—తెలంగాణా సమస్యపై సంప్రతింపులకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 14—

తెలంగాణా సమస్యను గురించి చర్చించేందుకు తెలంగాణా నుంచి మరి కొంతమంది ప్రతినిధులను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆహ్వానించినట్టు తెలుస్తున్నది.

రేపటిమంచి మూడు రోజుల లోపల తమను వీలైన తేదీన కలుసుకొన వచ్చునని ఆమె సూచించారు.

తెలంగాణావ్యద్ధ నాయకుడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, తెలంగాణా సమస్యపై మంత్రివర్గానికి రాజీనామా ఇచ్చిన శ్రీ కొండా లక్ష్మణ్, ప్రత్యర్థి కాంగ్రెస్ నాయకుడు శ్రీ జె. వెంగళరావు, ప్రత్యర్థి వర్గానికి చెందిన ఒక ప్రతినిధిని ప్రధాన మంత్రి ఆహ్వానించారు.

శ్రీ లక్ష్మణ్ ఏప్రిల్ 16 వ తేదీన ఢిల్లీ బయలుదేరి వెళ్తున్నారు. శ్రీ వెంగళరావు ప్రధాని ఆహ్వానాన్ని నిరాకరించారు వృద్ధాప్యం, అనారోగ్య కారణాలతో శ్రీ రంగారెడ్డి ప్రయాణానికి సిద్ధమయ్యేది లేనిది తెలియలేదు.

ఈ దశలో చర్చల మూలంగా ప్రయోజనమేమీ వుండదని తెలంగాణా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నాయకులను ఢిల్లీ చర్చలలో పాల్గొనడానికి గత వారంలో ప్రధాని పిలిచినట్టయితే మరింత బాగుండేదని వారు తలుస్తున్నారు. "ఇప్పుడు వెళ్ళడం కాలం, ధనం వృధా" అని ఒక ప్రతినిధి అన్నారు.

తాను ఢిల్లీ వెళ్ళడం మూలంగా ప్రయోజనమేమీ ఉండదని తన విశ్వాసమైనప్పటికీ, ఈ సమస్యకు రాజకీయ పరిష్కారం అవసరం గురించి మరి ఒకసారి ఈఅవకాశాన్ని ఉపయోగించుకొని ప్రధాన మంత్రికి నచ్చజెప్పాలని తాను కోరుతున్నానని శ్రీ కొండా లక్ష్మణ్ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు

"ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలి"

ఆ ప్రాంతం న్యాయవాదుల సదస్సు తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 14—ప్రత్యేక తెలంగాణా కోర్కెను బలపర్చాలని తెలంగాణా జిల్లాల న్యాయవాదుల సదస్సు గత రాత్రి తీర్మానించింది.

తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలకు, జంట నగరాలకు చెందిన అయిదు వందల మందికిపైగా న్యాయవాదులు ఈ సదస్సులో పాల్గొన్నారు. సదస్సు గత రాత్రి పొద్దుపోయిన తరువాత ముగిసింది.

రక్షణల విషయంలో ఇచ్చే హామీలు తెలంగాణా ప్రజలను సంతృప్తి పరచలేవని కూడా సదస్సు తీర్మానించింది.

ప్రత్యేక తెలంగాణా కోరుతూ లక్సెట్టిపేట పంచాయతీ సమితి తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 14— ప్రత్యేక తెలంగాణను ఏర్పాటుచేయాలని కోరుతూ లక్సెట్టిపేట పంచాయతీ సమితి నిన్న ఏకగ్రీవంగా తీర్మానించినట్లు నేడిక్కడ తెలంగాణా ప్రజాసమితి కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశం

ఏప్రిల్ 19వ తేదీన హైదరాబాద్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14—తెలంగాణాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి చర్చించేందుకు తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశం ఏప్రిల్ 19 వ తేదీ ఉదయం పది గంటలకు ఇక్కడ గాంధిభవన్‌లో జరుగుతుందని అధ్యక్షులు శ్రీ చొక్కారావు నేటి సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

అత్యవసర సర్వసభ్య సమావేశం అదే రోజు సాయంత్రం మూడు గంటలకు ప్రకాశం హాలులో జరుగుతుంది.

ఎనిమిది మంది జనసంఘం కార్యకర్తల అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 15—వరంగల్ జిల్లాకుచెందిన ఎనిమిదిమంది జనసంఘం కార్యకర్తలు రాజభవనంవద్ద ధరణ జరపడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో పోలీసులు అరెస్టుచేశారు.

తమ్మాంధానికి శ్రీ లింగాల రామచంద్రారెడ్డి నాయకులు.

ఇండియా, యుగోస్లావియాల వాణిజ్య సహకారం

సంయుక్త ప్రకటనలో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14—యుగోస్లావియా ప్లానింగ్ కమిషన్ భారత ప్లానింగ్ కమిషన్‌తోపు, కొందరు కేంద్ర మంత్రులతోను గత పదిరోజుల కాలంలో జరిపిన చర్చల ఫలితంగా ఇండియా, యుగోస్లావియాలమధ్య విస్తృత స్థాయిలో పరిశ్రమలు, నౌకా నిర్మాణం, వ్యవసాయాభివృద్ధి, వాణిజ్య రంగాలలో సహకారానికి అవకాశ మేర్పడింది.

తమ చర్చలు పరస్పరమయ్యాయని, ఉభయదేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో పరస్పర సహకారానికి ఈచర్చలు దోహదంచేసినట్టు నేడు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ప్లానింగ్ కమిషన్, యుగోస్లావియా ప్లానింగ్ కమిషన్ ప్రతినిధివర్గం ఉద్ఘాటించాయి.

లోకసభలో తీవ్ర గందరగోళం

పూరీ శంకరాచార్యకు వ్యతిరేకంగా కాంగ్రెసు సభ్యుల వ్యాఖ్య ఫలితం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14—నేడు లోకసభలో సాంఘిక సందేశ పద్దులపై చర్చ జరుగుతున్న సమయంలో పూరీ శంకరాచార్యకు, ఆర్.ఎస్.ఎస్. అధ్యక్షుడు శ్రీ గోల్వాల్కర్‌లకు వ్యతిరేకంగా కొన్ని వ్యాఖ్యలు చేయడంతో లోకసభలో పెద్ద ఎత్తున గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

అస్పృశ్యతను సమర్థించినందుకు పూరీ శంకరాచార్యపై కనీస చర్యగా, ఆయనను ప్రాసిక్యూట్ చేయాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. ఎమ్. సిద్దియ్య తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

పూరీ శంకరాచార్యకు, శ్రీ గోల్వాల్కర్‌కు మతిభ్రమించినదని, అందువల్ల వారిని పిచ్చి అనుపత్రికి సంపాలి కాంగ్రెసు సభ్యులు శ్రీ అమృతనహాత అన్నారు.

శ్రీ నహాత ఈ వ్యాఖ్య చేయడంతో జనసంఘం సభ్యులు శ్రీ హెచ్. సి. కద్వాయ్, శ్రీ ఓ. పి. త్యాగి, శ్రీ జగన్నాథరావు జోషీలు ఆ వ్యాఖ్యకు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు.

దానితో గందరగోళ పరిస్థితి ఏర్పడింది,

దక్షిణాఫ్రికాకు సరుకుల రవాణా నిలుపుదల

రేవు కార్మికుల నాయకుని ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 15— దక్షిణ ఆఫ్రికాలోని నల్లజాతి వారికి ప్రాథమిక మానవ హక్కులను పదివరచి, అల్ప సంఖ్యాక వర్గమైన తెల్లజాతివాడు తమజాతి ఆధిక్యాం, విభజన విధానాలకు స్వస్తి చెప్పేవరకు, దక్షిణ ఆఫ్రికా రేవులకు సరుకుల రవాణాచేసే దేశాలన్నీ తమ నౌకలను విమానాలను ఆటువైపుకు పోనీయకుండా "పూర్తిగా ఆర్థిక బహిష్కరణ" జరిపి వెలివేయాలని అఖిలభారత నౌకాపరిశ్రమ కార్మికుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి మొన్న ప్రకటించారు రవాణా సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

కాలికట్ మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది కడుపు భత్యం పెంచాలని కోరుతూ మూడు రోజులుగా సమ్మె చేస్తున్న కారణంగా రోడ్డు ప్రక్కన చెత్తకుండీలు నిండిపోయి, వీధులు పాకిపోక్లు అపరిశుభ్రంగా ఉన్నట్టు కాలికట్ వార్త.

మెదక్ జిల్లా పట్టణాలలో సంపూర్ణ హర్తాళ్

కొత్తగూడెంలో న్యాయవాదులు కోర్టు కు హాజరుకాని స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 15—

మెదక్ జిల్లాలోని అన్ని తాలూకా కేంద్రాలలోను శాంతియుతంగా సంపూర్ణ హర్తాళ్ జరిగినట్టు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

కూరగాయలు, కిరీ బడ్డీలు కూడా మూసివేశారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ పి రామచంద్రారెడ్డి, విషేధాజ్ఞలను ధిక్కరించి సంగారెడ్డిలో అనేక మంది ప్రజలు సత్యాగ్రహం చేశారని, కాని పోలీసులు ఎవరినీ కస్టడీలోకి తీసుకోలేదని తెలియజేశారు.

ఎక్కువమందిని జైళ్ళలో నిర్బంధించడం మూలంగా అపరిశుభ్ర పరిస్థితులు ఏర్పడ్డాయని, కలరా రావచ్చునని భయపడుతున్నారని తెలుస్తున్నది.

భమ్మం జిల్లాలో

భమ్మం జిల్లాలో భద్రాచలం సబ్ డివిజన్ మినహా, తెలంగాణా ఎస్. జి. టి. లాంఛనసమ్మె సంపూర్ణంగా జరిగింది. కొత్తగూడెంలో, న్యాయవాదులు కోర్టులకు హాజరుకాలేదు. కొత్తగూడెం, భద్రాచలంల మధ్య ఆర్. టి. సి. వారు లాంఛనంగా కొన్ని బస్సులను మాత్రం నడిపారు.

సచివాలయం ముందు బాలికల ప్రదర్శన

సచివాలయం ప్రధాన ద్వారం ముందు "జై తెలంగాణా" నినాదాలు ఇస్తూ నేటి ఉదయం ప్రదర్శనలు జరిపిన సుమారు 25 మంది బాలికలను, వీరిలో ఎక్కువ మంది చిన్నపిల్లలను తొలగించడం పోలీసులకు చాలా కష్టమైంది.

తెలంగాణా ప్రజాసమితి ప్రారంభించిన సత్యాగ్రహ ఉద్యమంలో ఇది కూడా భాగం.

బాలికలు దళాలుగా బయలుదేరి సచివాలయంవద్దకు నడిచివెళ్ళి, ప్రధాన ద్వారం వద్ద నిలబడి, "జై తెలంగాణా", "ముఖ్యమంత్రి డౌన్‌డౌన్" అని నినాదాలు ఇవ్వసాగారు. వారిని శ్రీ పోలీసులు ట్రక్కులలోకి ఎక్కించినప్పుడు "పోలీస్ జాలుం నశించాలి" అంటూ నినాదాలు ఇచ్చారు. ట్రక్కులలోకి ఎక్కడానికి చిన్నపిల్లలు ప్రతిఘటించడంతో శ్రీ పోలీసులకు, వారికి మధ్య కొంతసేపు పెనుగులాట జరిగింది, అక్కడనుంచి వారిని తొలగించడానికి పోలీసులకు సుమారు అరగంటసేపు పట్టింది.

జై తెలంగాణా నినాదాలు యిస్తూ తరువాత సచివాలయంవద్దకు వచ్చిన 15 మంది బాలురదళాన్ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

రైళ్ళపై రాళ్ళు

నీలాచలంపండి ప్రాంతంలో ఆందోళనకారులు నేటి ఉదయం రైళ్ళపై రాళ్ళు విసిరినట్టు తెలుస్తున్నది.

కాసీపూర్ సంఘటన దర్యాప్తుకు కమిషన్

కేంద్ర ప్రభుత్వ చర్యకు శ్రీ చావన్ సమర్థన

బెంగాల్‌పట్ల పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నట్టు కమ్యూనిస్టులు చేసిన ఆరోపణలకు తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14—

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపట్ల కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నదని కమ్యూనిస్టులు చేసిన ఆరోపణలను హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోకసభలో త్రోసిపుచ్చారు

కాసీపూర్ కాల్పుల సంఘటన విషయమై దర్యాప్తుకు కమిషన్‌ను కేంద్రం నియమించడాన్ని శ్రీ చావన్ గట్టిగా సమర్థించారు. కమిషన్ ఏర్పాటుచేసేముందు రాష్ట్ర ప్రభుత్వంలో సంప్రతించడం జరగలేదన్న ఆరోపణలకు కూడా ఆయన తగిన సమాధానమిచ్చారు.

ఈ సంఘటన గురించి కనీసం వామపక్షాలతోనైనా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేంద్రానికి తెలియజేయలేదని, ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ నాయకుడు ఏమి చెప్పనున్నారో అనే విషయాన్ని కూడా తాను వార్తాపత్రికల నుంచి తెలుసుకొనవలసివచ్చినదని శ్రీ చావన్ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పరిధిని గౌరవించినట్టుగానే కేంద్ర ప్రభుత్వ పరిధిని కూడా గౌరవించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

తొలుత చర్చ జరిగిన సమయంలో పలువురు సభ్యులు శ్రీ చావన్‌పట్ల దుర్భరప్ చేయాలని కోరారు.

శ్రీ డాంగే సూచన

పశ్చిమ బెంగాల్ విషయంలో కమ్యూనిస్టులతో వ్యవహరిస్తున్నందుకు శ్రీ చావన్‌పట్ల దుర్భరప్ చేయాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే తొలుత చర్చను ప్రారంభిస్తూ ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

రక్షణ మంత్రి ప్రకటన

కేంద్ర ప్రభుత్వం అధ్యక్షతన నిర్వహించే సంస్థలో జరిగిన కాల్పులపై వ్యాయవిచారణ జరిపించే హక్కు కేంద్రానికి వున్నదని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

అయితే ఈ సమస్యపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో చర్చించడానికి తాము సిద్ధంగా వున్నామని కూడా ఆయన అన్నారు.

లోకసభ చర్చలో ఆయన తోక్యం కలుగజేసుకొని మాట్లాడుతూ, కాల్పులతో సంబంధం వున్న రక్షణ శాఖ నిబంధనని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని కోరడం సబబు కాదని అన్నారు. న్యాయస్థానం ద్వారా వారిని అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరాలని ఆయన అన్నారు.

బెంగాల్ బంద్‌ను నిర్వహించినందుకు కేంద్ర హోం మంత్రి శ్రీ చావన్ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని దుర్భరప్ చేయగల రని తాను భావించానని ఆచార్య రంగా అన్నారు. బంద్‌ను వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఎట్టి ఆదేశం యివ్వనందుకు కేంద్ర ప్రభుత్వం దాదాపు ఇవ్వాలని జనసంఘం సభ్యుడు శ్రీ కె. ఎల్. గుప్త అన్నారు.

ఇంతకుపూర్వం కేంద్ర హోం మంత్రి శ్రీ చావన్ జవాబుచెబుతూ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో కేంద్రం సహకరించగలదని అన్నారు.

కమ్యూనిస్టులు అధికారంలోనికి వచ్చిన రాష్ట్రాలలో తమ కార్యక్రమం అమలుకు పూర్తి స్వేచ్ఛ వున్నదని శ్రీ చావన్ అన్నారు. అయితే, తమకు అనుకూలంగా వున్నంతవరకు రాజ్యాంగాన్ని వినియోగించుకుంటారని, సాధ్యపడకపోతే బంద్‌ను నిర్వహిస్తారని శ్రీ చావన్ విమర్శించారు.

వివిధ పార్టీలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వాలు వుండడం తప్పనిసరి అని, అయితే కేంద్రాన్ని కాదనలేనపుడు రాష్ట్రప్రభుత్వాలు భావించడం పొరపాటు కాగలదని శ్రీ చావన్ హెచ్చరించారు.

సబ్సిడీల ధరల తగ్గింపు

ప్రభుత్వం పరిశ్రమతో సంప్రతిస్తున్నట్టు మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14—సబ్సిడీ ధరలు తగ్గించాలన్న విషయంపై ప్రస్తుతం పరిశ్రమ దారులతో చర్చించడం జరగుతున్నదని కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ సహాయమంత్రి శ్రీ డి. ఆర్. చావన్ లోకసభలో చెప్పారు.

ముడి వస్తువుల ధరలు తగ్గినందున సబ్సిడీ ధరలు తగ్గించవచ్చని సబ్సిడీ ఉత్పత్తిదారులను అడుగడానికి ప్రభుత్వం సంకల్పించిందా? అని శ్రీ మధులిమాయే అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయం చెప్పారు.

దేశంలోని ప్రముఖ సబ్సిడీ ఫ్యాక్టరీలు గత మూడు సంవత్సరాలుగా పొందిన రాబడిని గురించి తాను తెలుసుకోవాలనుకుంటున్నట్టు శ్రీ లిమాయే కోరారు.

దీనికి కావాలని శ్రీ చావన్ చెప్పారు.

కేంద్రం-రాష్ట్రాల సంబంధాలు

ముఖ్యమంత్రులతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 — కేంద్రం-రాష్ట్రాల మధ్య సంబంధాల సమస్యపై వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో 18 నుంచి రెండు రోజులపాటు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చర్చలు జరుపుతారు.

మొదటి రోజున ప్రధాని శ్రీమతి గాంధి కాంగ్రెసు ముఖ్య మంత్రులతోను, రెండవ రోజున అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతోను చర్చలు జరుపుతారు.

12 లక్షల పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి

నాలుగవ ప్రణాళికలో సమకూర్చనున్నట్టు డాక్టర్ కె.ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14—నాలుగవ పణాళిక కాలంలో 12.5 లక్షల పంపు సెట్లకు విద్యుచ్ఛక్తిని సమకూర్చడం జరగగలదని కేంద్ర మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు నేడు లోకసభలో లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

నేషనల్ గ్రిడ్ సిస్టమ్ ఏర్పాటులో ఇంకా మిగిలివున్న లింక్‌లను నాలుగవ ప్రణాళికలో పూర్తిచేయడం జరగగలదని ఆయన చెప్పారు.

అయిదవ ప్రణాళికా కాలంలో ట్రాన్స్‌మిషన్ లైన్లను మరింతగా అభివృద్ధి చేయడం జరగగలదని ఆయన అన్నారు.

శ్రీ రత్నసభాపతి విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 14— శ్రీ జి. వి. సుధాకరరావును అరెస్టు చేయడాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఎతిఎజెల ఉపనాయకుడు శ్రీ టి. రత్నసభాపతి నేడు ఖండించారు. తెలంగాణా ప్రజల కొర్కెలవల్ల ఈ విధమైన దమననీతిని శ్రీ బ్రహ్మానందరెడ్డి అవలంబించే ఎత్తుగడే, దీనివల్ల తెలంగాణా ఉద్యమం మరింత బలపడగలదని శ్రీ రత్నసభాపతి హెచ్చరించారు.

శ్రీ సుధాకరరావు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా లిచ్చినప్పటికీ, శ్రీ సుధాకరరావును పోలీసులు అరెస్టుచేసి పోలీస్ కంట్రోల్ రూములో దాదాపు అరగంటలపాటు వుంచినట్టు శ్రీ రత్నసభాపతి ఆరోపించారు. గత అరు రోజుల నుంచి శ్రీ సుధాకరరావు చెమ్ము పొట్టల బాధనుపడుతున్నట్టు ఆయన చెప్పారు.

ధర్మశాలలో దేవాలయం విధ్వంసం

భద్రాచలం, ఏప్రిల్ 14 —

విన్న రాత్రి భద్రాచలం సంభవించిన పరిణామాలతో భద్రాచలం పట్టణానికి 20 మైళ్ళ దూరంలో వున్న ధర్మశాలలో శ్రీరామ దేవాలయం కూలిపోయినది. కేవలం గోపురం మాత్రమే నామం కాకుండా మిగిలివున్నది. సుమారు 20 మందికి గాయాలు తగిలినవి. భద్రాచలం సంభవించే సమయంలో మత సంబంధమైన పూజలు జరుగుతున్నవి. ప్రజలు భీతావహులై ఎవరికి తోచిన దిక్కుకు వారి పారిపోయారు. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఎలుపుగాడు ఎత్తాడు వారిలో ఇద్దరు తరువాత అయన త్రీలో మరణించారు.

సుమారు 20 మంది గాయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14— గారో కొండలలో పూర్లెరీ పోలీసు స్టేషన్ పరిధిలోవున్న బయాపారా గ్రామంలో నిన్నరాత్రి పెను తుపాను ఉధృతికి నలుగురు వ్యక్తులు మరణించగా, మరి ఏడుగురు గాయపడినట్లు నేటి మధ్యాహ్నం ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

అస్సాంలో తుపాను : నలుగురి మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14— నిన్నరాత్రి పెను తుపాను ఉధృతికి నలుగురు వ్యక్తులు మరణించగా, మరి ఏడుగురు గాయపడినట్లు నేటి మధ్యాహ్నం ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

ఇజ్రాయెలీ విమానం కూల్చివేత

కయిరో ప్రకటన

కయిరో, ఏప్రిల్ 14—సూయెజ్ కాల్వ పొడవునా నేటి మధ్యాహ్నం స్థానిక కాలమానం ప్రకారం ఒంటి గంటకు అరబ్, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఒకవైపు కాల్పులు జరుగుతుండగా, మరొక వైపున సూయెజ్ పోర్టుపై విమానాల యుద్ధం కూడా ప్రారంభమైనది. అరబ్, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు పరస్పరం దాడులు జరిపాయి

సూయెజ్ పటంలో ఇజ్రాయెలీ మిరేజ్ విమానాన్ని కూల్చివేసినట్టు కయిరో ప్రకటించింది.

అలహాబాద్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘెరావ్

అలహాబాద్, ఏప్రిల్ 14— అలహాబాద్ యూనివర్సిటీకి చెందిన వందమంది విద్

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి

రాయలసీమ సదస్సు లక్ష్యాన్నిగురించి కర్నూలు సభలో శ్రీ పి. బసిరెడ్డి వివరణ

ప్రతి జిల్లాకు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, ఏప్రిల్ 15—

రాయలసీమ సదస్సు ప్రత్యేకంగా జిల్లాతో వెనుకబడివున్న రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ఉద్దేశించినదని, ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం ఏర్పడుటను కోరేందుకు కాదని, ఈ ప్రాంతం వారికి సమైక్య ఆంధ్రప్రదేశ్ మాత్రమే అఖిల ఆంధ్రుల శ్రేయస్సును సాధించగలదన్న దృఢనమ్మకమున్నదని, రాయలసీమ కర్షక సమ్మేళనం నాయకుల ప్రతినిధివర్గ సదస్సులో శ్రీ పి. బసిరెడ్డి ఉద్ఘాటించారు.

నిన్న స్థానిక పరిషత్తు హాలులో జరిగిన ఈ సభకు రాయలసీమ సదస్సు కన్వీనర్ శ్రీ ఎం. కె. వి. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సదస్సు మే నెల చివరి వారంలో ప్రొద్దుటూరువద్ద రాయలసీమ మహాసభ ఏర్పాటుకు సంబంధించి ఆహ్వానసంఘం, తదితర కమిటీలను రూపొందించే సమిత్తం ఈ నెల 20వ తేదీన సమావేశం కానున్నది.

శ్రీ బసిరెడ్డి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, "తెలంగాణా ప్రజలతో పోటీ పెట్టుకోవాలన్న ఉద్దేశం ఏమాత్రం లేదని, వారి అభివృద్ధిని అణచివేయడమనుద్దేశించలేదని, అయితే గత అయిదు సంవత్సరాలుగా రాయలసీమ జిల్లాల అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు భావిస్తున్నారని పేర్కొనదగు. తుంగభద్ర జలాలలో ఆంధ్రప్రదేశ్‌కు కోత విధించిన దృష్ట్యా కడప, అనంతపురం జిల్లాలకు లాభించడం కాక, అనంతపురంజిల్లాకు మాత్రమే ప్రయోజనం చేకూర్చుతున్నాయని తెలియజేస్తూ, ప్రతి జిల్లా ప్రణాళికలను రూపొందించాలని, ఈ ప్రణాళికల ప్రాతిపదికపై ఈ ప్రాంతం అభివృద్ధికి రాయలసీమ సదస్సు బృహత్ ప్రణాళికలను తయారుచేస్తుందని ఆయన అన్నారు.

శ్రీ వై. అదినారాయణరెడ్డి ప్రసంగిస్తూ, హైదరాబాద్‌లో తెలంగాణా ప్రజలు జరుపుతున్న విద్వేషపూరిత ఉద్యమాన్ని తక్షణమే ఆరికట్టాలని, ప్రభుత్వం ఇందుకు చిత్తం సత్వర చర్యలు గైకొనాలని అభ్యర్థించారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి [illegible] దుకు రాయలసీమ ఉద్యమం అత్యవసరమని [illegible] పేర్కొన్నారు.

శ్రీ [illegible] మారెడ్డి ఉపన్యసిస్తూ, రాయల[illegible]కు అభివృద్ధి ప్రణాళికలు ఈవర్ [illegible] రూపొందించారని, ప్రతి జిల్లా లోను [illegible] దికలవారీ కార్యక్రమం ద్వారా [illegible]లుఎరచాలని, ఇందుకోసం కేం[illegible] ప్రభుత్వం ఉదారంగా నిధులు మం[illegible]చేయాలని కోరారు.

శ్రీయుతులు పూల సుబ్బయ్య, ఎస్. వి. నాయుడు, రామ సుబ్బారెడ్డి, షంషీర్ బేగ్ ప్రభృతులుకూడా ప్రసంగించారు.

జలియన్‌వాలాబాగ్ మృతవీరులకు సంస్మరిస్తూ సదస్సులో పాల్గొన్నవారంతా కొన్ని నిమిషాలపాటు మౌనం వహించారు.

రాష్ట్ర సమైక్యత అవశ్యకమని శ్రీ రాజశేఖరరెడ్డి అభిభాషణ

కర్నూలు, ఏప్రిల్ 15— నిన్నరాత్రి ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ, తెలంగాణా జిల్లాలతోపాటు సమస్తాంధ్రలో వుండేందుకై ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దుచేయాలని, తెలంగాణా మిగులు నిధులను తరిగి చెరిందడంతోపాటు రాష్ట్రాభివృద్ధికి తగినన్ని నిధులను సమకూర్చాలని పేర్కొన్నారు.

జిల్లాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కావలసిన ఆర్థిక సహాయాన్ని పొందడానికి కేంద్ర ప్రభుత్వంలో గట్టి మద్దతు అవసరమైనదన్నారు. సమైక్యఆంధ్ర ప్రదేశ్ అత్యావశ్యకమైనదనిన ప్రత్యేక తెలంగాణా స్థాపనను తనవాగ్ వ్యతిరేకిస్తున్నదని శ్రీ రాజశేఖరరెడ్డి తెలిపారు.

అమ్మిశెట్టులకు కేంద్రమంత్రి పరిగణింపబడుతున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలంగాణా ప్రజల అభీష్టాలకు వ్యతిరేకంగా చరించారని, మాజీ ముఖ్యమంత్రులైన శ్రీయుతులు సంజీవరెడ్డి, సంజీవయ్య కూడా తెలంగాణా ప్రజల హృదయవిదారక పరిస్థితికి దాక్షిణ్య వహించారని, అందుచేత ప్రధానిజవహర్‌లాల్‌నెహ్రూ తెలంగాణా ప్రజలను సంతృప్తి పరిచలేక పోయినవని శ్రీ బ్రహ్మానందరెడ్డి పదవినుంచి వైదొలగి తేనే పరిస్థితి మెరుగవుతుందని అయన పేర్కొనింపారు.

సభకు శ్రీ సి. ఎం. రామయ్య వరకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పూల సుబ్బయ్య, స్వామిరెడ్డి ప్రభృతులు కూడా ఉపన్యసించారు.

తెలంగాణా ప్రాంతీయ కమిటీకి చట్టబద్ధమైన అధికారాలు: శ్రీ టి.కె.ఆర్. శర్మ సూచన

కర్నూలు, ఏప్రిల్ 15 — సంయుక్త సోషలిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు శ్రీ టి.కె.ఆర్. శర్మ మంత్రివర్గ విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని సూచించిన అష్ట సూత్ర కార్యక్రమం రాష్ట్ర స్వతంత్ర ప్రతిపత్తికి భంగంకలిగిస్తుందని, తెలంగాణా సమస్యల పరిష్కారాన్ని ఈ కార్యక్రమం సాధించలేదని చెప్పాడు.

దీనికి ప్రత్యామ్నాయంగా ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలు ఇవ్వాలని సర్వేసులను క్రమబద్ధం చేయాలని సూచించారు.

"అర్చకులు ఉద్యోగులు కాదు"

భద్రాద్రి దేవాలయ కార్య నిర్వహణాధికారి వివరణ

భద్రాచలం, ఏప్రిల్ 15 — భద్రాద్రి దేవాలయంలో విధులకు జీతాలు ఇవ్వడం లేదని పత్రికలలో వచ్చిన వార్తలను ("ఆంధ్రజ్యోతి"కాదు) ప్రస్తావిస్తూ, అర్చకులు దేవాలయం ఉద్యోగులుకారని, కనుక వేతనం చెల్లించాలనే ప్రశ్నే లేదని దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీ కె. శేషయ్య వివరించారు.

సిబ్బంది జీతాలను ప్రస్తావిస్తూ కొంతమంది గుమస్తాలు అధ్వాన్నులకింద పెద్ద మొత్తాలను ముందుగానే తీసుకున్నారని, వారికి ఇబ్బందికలుగకుండా సులభ వాయిదాల పద్ధతిమీద జీతాల నుంచి తిరిగి రాబట్టుకొనడం జరగగలదని శ్రీ శేషయ్య చెప్పాడించారు.

[illegible]యోగులకు పెన్షన్లు తగుజేయడంలో తనతో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలను తెలిపారు.

పెక్కలి సమితి సమావేశం

పెక్కలి, ఏప్రిల్ 15— ఇటీవల పెక్కలి పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం ప్రెసిడెంటు శ్రీ అల్లాడ జనార్దనరావు అధ్యక్షతన జరిగినది.

అభివృద్ధి కార్యక్రమాలనుసమీక్షించారు.

సబ్-కలక్టరు శ్రీ మునివేంకటప్ప ఈ యేడు పెక్కలిలా ప్రథమ శ్రేణి కావడం పట్ల సంతోషం వ్యక్తపరచారు.

సమితి అధ్యక్షులు శ్రీ జనార్దనరావు అయిదు వేల రూపాయలను విరాళంగా ఇవ్వడానికి అంగీకరించారు.

శ్రీకాకుళం జిల్లా కంపౌండర్ల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 15— ఇక్కడి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో శ్రీకాకుళంజిల్లా ఫార్మసిస్టు (కంపౌండర్ల) సంఘ వార్షికోత్సవం మొన్న జరిగినది.

సభకు జిల్లాఆరోగ్య శాఖాధికారి శ్రీ టి. కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం అనుమతి సూపరింటెండెంటు శ్రీ టి. ఎస్. నరసింహారావు సభను ప్రారంభించారు.

సభలో శాసనసభ్యులు శ్రీ తంగి సత్యనారాయణ, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు శ్రీ ఎ. అప్పలస్వామి. జనరల్ సెక్రటరీ శ్రీ వి. రామారావు, స్థానిక ఎస్. జి. టి. సంఘం కార్యదర్శి శ్రీ గుడునాథరావు ప్రభృతులు ప్రసంగించారు.

కంపౌండర్ల ఉద్యోగ సరిస్థితులు మెరుగు పడవలెనని, ప్రభుత్వం ఉత్తరువులనుఅధికారులు వెంటనే అమలు జరుపవలెనని దుస్తుల ఎలవెన్సు ఇవ్వవలెనని వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

శ్రీ దాసిరాజు వందన సమర్పణతో సభముగిసింది. జిల్లా ఫార్మసిస్టుల యూనియన్ నూతన కార్యవర్గంగా ఈ కిందివారు ఎన్నికయ్యారు.

అధ్యక్షులు: శ్రీ పోతలగున్నయ్య. (ఎమ్ ఎల్. ఎ.) ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. బాపిరాజు, శ్రీ ఆర్. వి. సూర్యనారాయణ. (కార్యదర్శి.) శ్రీ పి. సి. హెచ్. , మిస్సల్ కోశాధ్యక్షులు: శ్రీ టి. నరసింగరావు.

భీమవరంలో భూకంపం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, ఏప్రిల్ 15— మొన్నరాత్రి 8-58 గంటలకు భీమవరంలో కొద్ది సెకండుపాటు భూమి కంపించింది.

ప్రకంపనం అనుభూతిపొందిన వెంటనే ప్రజలు భీతావహులై తమ ఇండ్ల వెలుపలకు వచ్చారు. అప్పుడే నిద్రలేచిన ఒక బాలుడు మంచంపై నుంచి క్రిందపడ్డాడు. అయితే గాయాలేమి తగులలేదు.

ఈ సందర్భంగా ఒక కిరోసిన్ లాంతరు కూడా క్రిందపడి దొర్లింది. పనులు గడిగిన అరిచాయి.

భవన నష్టాలు, ప్రాణహాని సంభవించలేదు.

అమలాపురంలో విద్యుచ్ఛక్తి శాఖ పనివాని దుర్మరణం

అమలాపురం, ఏప్రిల్ 15— పదవశేది సాయంత్రం అయిదు గంటలకు అమలాపురం ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటులో పొల్సరుగా పనిచేస్తున్న పత్తి సత్యం అనే సత్యనారాయణ (వయస్సు40) డ్యూటీలో ఉండగా బజారులో పోలుమీద ఫ్యూజు మార్చడానికి పెకిఎక్కగా ఎలక్ట్రిక్ షాక్‌తగిలి, వెంటనే కిందపడి, తల బ్రద్దలై మరణించాడు. ఇతనికి భార్య, ఆరుగురు పిల్లలు వున్నారు.

రామగుండంలో దుక్క-ఇనుం ఫ్యాక్టరి

స్థాపనకు ప్రయత్నాలు

కరీంనగర్, ఏప్రిల్ 15— ఆంధ్రప్రదేశ్ ఉపపరిశ్రమల అభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ మాధవరెడ్డి. శాసనసభ్యులు శ్రీ నీహెచ్. సత్యనారాయణరావు పరిశ్రమల శాఖ డిప్యూటి డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్, సాంకేతిక నిపుణులు, సంస్థ సహాయంతో రామగుండంలో దుక్క-ఇనుము ఫ్యాక్టరీని స్థాపించడానికి స్థలనిర్ణయంకోసం ఇటీవల రామగుండంలోని ఇండస్ట్రియల్ ఏరియాను సందర్శించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. మాలకొండయ్య, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావుతో శ్రీ మాధవరెడ్డి చర్చలు జరిపారు.

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలను వివరించి, పరిశ్రమల స్థాపనకు గల స్థలం సమర్పణగలదని కలెక్టరు శ్రీ మాలకొండయ్య హామీ ఇచ్చారు.

కరీంనగర్ జిల్లాలో జూనియర్ కాలేజీలు

యూనివర్శిటీ కమిషన్ పరిశీలన

కరీంనగర్, ఏప్రిల్ 15— కరీంనగర్ జిల్లాలో జూనియర్ కాలేజీల స్థాపన విషయమై పరిశీలించే నిమిత్తం ఉస్మానియా యూనివర్శిటీ కమిషను ఇటీవల జిల్లాలో విహరించారు. మంథని, పెద్దాపల్లి, సిరిసిల్ల, జగ్గయ్యపేట, కోరుట్ల మెట్పల్లిలలో పాఠశాలలను, కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ బహుళార్థ సాధక పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసింది.

యూనివర్శిటీ కమిషను అధ్యక్షుడు శ్రీ ఎస్. కృష్ణమూర్తి, కరీంనగర్ ప్రభుత్వ కళాశాల ప్రధాన అధ్యాపకులు శ్రీ ఐ. పి. పురపతిరావు, అదిలాబాదు ప్రభుత్వ కళాశాల ప్రధాన అధ్యాపకులు శ్రీ ఎం. ఎస్. కొత్త, జిల్లా విద్యాధికారి శ్రీమతి హమ్మంద్ కమిషను సభ్యులు పాఠశాలలను సందర్శించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. మాలకొండయ్యతోబాటు వారు చర్చలు జరిపారు.

కరీంనగర్‌లో మహిళ జూనియర్ కళాశాలను నెలకొల్పాలని కమిషన్‌ను అభ్యర్థించారు.

గూడూరులో మహిళా మండలి

గూడూరు, ఏప్రిల్ 15— ఇక్కడి మహిళా మండలి వార్షికోత్సవం మొన్న జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి ఎ. పద్మావతి రావు అధ్యక్షతన జరిగినది.

సినీనటి కుమారి పావిత్రి లలిత సంగీతం వినిపించారు.

శ్రీమతి వి. సావిత్రిదేవి బహుమతి ప్రదానం కావించారు.

పల్లెలు:బస్తీలు

సంద్యాల: కర్నూలు జిల్లా గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవారు మూడు రోజులపాటు కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ వస్తు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. స్థానిక బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ ఎ. సాల్మన్ దీనికి ప్రారంభోత్సవం చేశారు. చివరి రోజున ఏర్పాటు చేసిన బహిరంగసభకు హెడ్‌మాస్టరు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సుందరరావు, సుబ్బయ్య, లింగయ్య ప్రభృతులు మాట్లాడారు. శ్రీ ఎల్. సి. వెంకట సుబ్బయ్య వందన సమర్పణం చేశారు.

అరుదూరు: చిత్తూరు జిల్లా సత్యవేడు తాలూకా అరుదూరు పంచాయతీ 1968-69 పన్నులన్నీ నూడుపాళ్ళు వసూలు చేసినది. ఈ పంచాయతీ ఇప్పటికి పదునగా అయిదు సంవత్సరాల నుంచి పన్నులను నూటికి నూడుపాళ్ళు వసూలు చేసినది. పన్నుల వసూళ్ళ కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం పెద్దల ప్రజలు, సభ్యుల సహకారంతో నిర్వహించారు.

హుజూరాబాద్: భీమదేవరపల్లి సమితివారు 1968-69 లో పశు పోషణ కార్యక్రమాల పట్ల తగు శ్రద్ధ వహించి చెప్పుకోతగిన కృషి సల్పారు. సమితి పశు వైద్యశాల ద్వారా 11 వేల పశువులకు, 28,500 కోళ్ళకు చికిత్సలు చేశారు. కృత్రిమ గర్భోత్పత్తి ప్రచారంలో కూడా ఈ సమితి గణనీయమైన కృషి చేసి ఫలితాలను సాధించినది.

పురుషోత్తమపట్నం: ఇటీవల ఇక్కడ బేసిక్ ట్రయినింగ్ స్కూలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ విద్యార్థులు స్కూలు ఆవరణంలో సమావేశమై శిక్షణాలయంలో ఉపాధ్యాయ విద్యార్థి శ్రీ కె. వెంకటరావు అకాల మరణానికి గాఢమైన సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

జనగామ: ఇటీవల ఆంధ్ర భాషాభివర్ధిని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం ఇక్కడ జరిగినది. ఈ కింది వారితో నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులు: శ్రీ ఎం. ఎస్. కె. కృష్ణశర్మ. ఉపాధ్యక్షులు: శ్రీ పి. ఎ. ప్రసాదశర్మ, కార్యదర్శి: శ్రీ డి. లక్ష్మీనారాయణరావు. సహాయ కార్యదర్శి: శ్రీ కె. బాలయ్య. కోశాధికారి: శ్రీ పి. కొమురయ్య. పాఠశాల పాలక వర్గంలో ఉపాధ్యాయ ప్రతినిధి: శ్రీ గొరిపెద్ది రామకృష్ణారావు.

కర్నూలు: మునిసిపల్ కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ఉత్సవాలు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ కె. నాగిరెడ్డి అధ్యక్షతన మొన్న జరిగాయి. కర్నూలు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు వి. వి. రామమూర్తి వీటిని ప్రారంభించారు. మునిసిపల్ హాల్లు ఆఫీసరు డాక్టరు పి. గోపాలరాజు స్వాగతం పలికారు. జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టరు కె. బి. కృష్ణమోహన్, డాక్టరు ఐ. ఎస్ నరసయ్య మాట్లాడారు. జిల్లా వైద్య శాఖాధికారి డాక్టరు కె. రాఘవులు వందన సమర్పణం చేశారు.

హోమియోపతి స్వల్పవ్యవధి కోర్సు

హైదరాబాద్‌లో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 15—హోమియోపతిలో స్వల్పవ్యవధి అధ్యయన తరగతుల ప్రారంభసభ ఇక్కడ జరిగింది.

జైసూర్యా హోమియోపతి వైద్య కళాశాల ఆవరణలో జరిగిన ఈ సభకు శ్రీ పి. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. భోజరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు.

తొలుత డాక్టర్ జైసూర్యా స్మారక సంఘం కార్యదర్శి డాక్టర్ ఎస్. కృష్ణారావు సభికులను ఆహ్వానించారు.

ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల క్రీడల దినోత్సవం

ఖమ్మం, ఏప్రిల్ 15—స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల క్రీడల దినోత్సవం మొన్న జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు ఖమ్మం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీమాచిరాజు రామకృష్ణ అధ్యక్షత వహించారు.

జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవంచేస్తూ, విద్యార్థులనన్నిమతము అంపరచుకోవాలని హితవు చెప్పారు. వివిధ పోటీలలో గెలుపొందినవారికి గెజిటెడ్ ఇన్‌స్పెక్ట్రెస్ శ్రీమతి శ్రీకాంతం బహుమతులుపంచారు.

తొలుత ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కె. శాంతకుమారి స్వాగతం పలికారు.

కుమారి ఎస్. విజయలక్ష్మి వివేదిక చదివారు. కుమారి వి. వెంకటలక్ష్మి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఉన్నత పాఠశాలల వార్షికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఏప్రిల్ 15 — పట్టణ మోడల్ హయ్యరు సెకండరీ పాఠశాల 14వ వార్షికోత్సవం స్థానిక బేసిక్ ట్రయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. ఆదినారాయణ అధ్యక్షతన ఇటీవల జరిగినది. ప్రాంతీయ అటవీ శాఖాధికారి శ్రీ సి. వి. కొండారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయారు.

ప్రధానోపాధ్యాయిని కుమారి ఎం. సన్నీబాయి వార్షిక నివేదికను సమర్పించారు. అంతకుముందు శ్రీ ఎస్. ఆన్ జీవరత్నం పతాకావిష్కరణం చేశారు. శ్రీ టి. ఎస్. కమలాకాంతం సైన్సు ప్రదర్శనను ప్రారంభించారు.

ఆటల పోటీలలో గెలుపొందినవారికి శ్రీల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. హేమలత బహుమతి ప్రదానంచేశారు.

శ్రీమతి అన్నపూర్ణ రాధర్సు వందన సమర్పణం చేశారు.

పట్టణంలోని సి. ఆర్. రెడ్డి మెమోరియల్ మునిసిపల్ హైస్కూలు, మునిసిపల్ జూనియర్ బేసిక్‌స్కూలు, స్థానిక ఎస్. ఎ. పి. క్యాంపులో నాలుగవ వార్షికోత్సవాలుమునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ కె. నాగిరెడ్డి అధ్యక్షతన జరిగాయి. హెడ్మాస్టర్లు శ్రీ జి. శ్రీనివాసమూర్తి, శ్రీ జి. నరసింహులు వార్షిక నివేదికలను సమర్పించారు.

మునిసిపల్ కార్యదర్శి శ్రీ శంకరరావు డేశాయి, శ్రీ కె. సీతారామయ్య, (మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పి. సి. వెంకటరమణ మాట్లాడారు.

ఆటల పోటీలలో గెలుపొందినవారికి శ్రీమతి బార్గవి నంబియార్ బహుమతి ప్రదానం చేశారు

శ్రీ సుబ్రహ్మణ్యం వందన సమర్పణం చేశారు.

హాలహర్వి

కర్నూలు, ఏప్రిల్ 15— ఆలూరు తాలూకా హాలహర్వి గ్రామంలో జిల్లా పరిషత్తు స్కూలు నవమ వార్షికోత్సవం జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన మొన్న జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. సత్యనారాయణ గుప్త వార్షిక నివేదికను సమర్పించారు.

సర్వశ్రీ హెచ్. రామిరెడ్డి, పి. లింగారెడ్డి, హెచ్. వెంకటరామిరెడ్డి, టి. మాణిక్యశర్మ, హెచ్. సత్యనారాయణరావు తదితరులు సభలో మాట్లాడారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ హెచ్. బసరామిరెడ్డి తొలుత పతాకావిష్కరణచేశారు.

ఆలూరు

ఆలూరు, ఏప్రిల్ 15—ఇటీవల ఇక్కడి రామకృష్ణ హయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థి సారస్వత సంఘాల వార్షికోత్సవం జరిగినది. "విద్యశ్రీ" నెదుయమల్లి బాలకృష్ణారెడ్డిని సన్మానించారు. సభకు శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారు అధ్యక్షత వహించారు.

కావలి జవహర్‌భారతి ప్రధాన అధ్యాపకులు శ్రీ కె. వి. గోపాలస్వామి స్వాగతోపన్యాసం మిచ్చారు.

పాఠశాల కమిటీ అధ్యక్షులు శ్రీ కొటంరెడ్డి అదినారాయణరెడ్డి శ్రీ బాలరెడ్డిని పరిచయంచేశారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. సరసింహారావు తమ నివేదికలో ఈ పాఠశాలను జిల్లాలోగా అభివృద్ధిపరచవలసిన అవసరతను ప్రస్తావించారు.

గజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. స్వామిదాసు ఈ పాఠశాల ప్రత్యేకతను, విద్యా ప్రమాణాలను అభివృద్ధిపరచడంలో ఉపాధ్యాయులు అనుసరిస్తున్న విధానాలను, వారి పరిశోధనా దృష్టిని ప్రశంసించారు.

గోకవరం

కోడుకొండ, ఏప్రిల్ 15— ఇటీవల గోకవరంలో ని జిల్లా పరిషదున్నత పాఠశాల వ్యాయామ,సారస్వత సంఘాలవార్షికోత్సవ మహోత్సవ శ్రీవై. వెంకటరామయ్య అధ్యక్షతన జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు వార్షిక నివేదికను చదివారు.

సర్వశ్రీ టి. వి. రత్నాజీరావు, డాక్టరు పి. కృష్ణంరాజు, డాక్టరు శ్రీపాద వెంకట సోమయాజులు, ఎస్. విశ్వేశ్వరరావు ప్రభృతులు ఉపన్యసించారు.

ఉదయం శ్రీ దాసరి కాశీవిశ్వనాథం జండాను ఆవిష్కరించారు. అటలు, పాటలు, నాటిక, నాటిక, సారస్వతం పోటీలలో విజేతలకు శ్రీ పి. భోగలింగం బహుమతి ప్రదానం చేశారు.

ఉపాధ్యాయ బృందం తరపున శ్రీ టి. గంగాధర రామారావు, విద్యార్థుల తరపున శ్రీ పి. వెంకటేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

కావలి

కావలి, ఏప్రిల్ 15—ఇటీవల ఇక్కడి జిల్లా పరిషత్తు బహుళార్థ సాధక పాఠశాల వార్షికోత్సవం జరిగినది. సభకు నెల్లూరు జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. అతిథులకు పాఠశాల తెలుగు పండితులు శ్రీ జి. హనుమంతరావు స్వాగతం పలికి స్వాగత పత్రాన్ని సమర్పించారు.

విద్యార్థి సంఘం అధ్యక్షులు డి. సాయిబాబా సారస్వత సంఘం నివేదికను, ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. హనుమంతరావు తమ నివేదికను పఠించారు.

శాసన సభ్యులు శ్రీ అనం సంజీవరెడ్డి తమ స్నాతకోపన్యాసంలో విద్యార్థులు రాజకీయాలలో జోక్యం కలుగజేసుకొనరాదని సలహా ఇచ్చారు.

ఈ పాఠశాల జూనియరు కాలేజిగా రూపొందగలదనే ఆశాభావాన్ని కావలి సమితి అధ్యక్షులు శ్రీ వి. అయ్యపరెడ్డి వ్యక్తంచేశారు.

పారస్వత, ఆటల పోటీలలో విజేతలకు శాసన సభ్యులు శ్రీ గొట్టిపాటి సుబ్బానాయుడు బహుమతి ప్రదానం కావించారు.

ఆకాశవాణి

గురువారం, ఏప్రిల్ 17

విజయవాడ

357 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10భక్తిరంజని, 6-40ఆంగ్లంలో వార్తలు 6-45మా కిమ్ తాపశి, 6-50 పొలం పనులు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 సంస్కృతపాఠం, 7-45 సుబద్ధసంగీత్, 8-15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1 00 ఎస్. గోపాలరత్నం, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1.4 పనిరిపంటలు, 1-50 తెలుగులో వార్తలు, 2.00 వాతావరణ, సూచన ప్రసారసమాప్తి సా॥ 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామక్షేత్రి 6-30 చిత్రతరంగిణి 7-00 తెలుగులో వార్తలు, 7-15 పండుటీడులు, 8-00 ఉభయకుశలోపరి 8-25 గానమధుర 8-35 టిడే ఇన్ పార్లమెంట్ 9-00 ఆంగ్లంలో వార్తలు. 9-15 లలిత సంగీతం 10-30 అర్ధరాత్రిలో వార్తలు, 10-35 జన గణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతశిక్షణ, 7-30 సంస్కృతపాఠం, 7-45 వాద్యసంగీతం, 7-55సూక్తిమంజరి, 8-15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 5-55 ప్రసార విశేషాలు, 6-00 ఆంగ్లంలోవార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-25 వ్యవసాయదారులకు, 6-30 దాలిహార్, 7-00 తెలుగులో వార్తలు 7-15 పురాణ కాలక్షేపం, 7-30 లలిత సంగీతం 8 00 మీరు కొరిన పాటలు 8 45 జానపద గీతాలు. 9 00 ఆంగ్లంలో వార్తలు. 9.15 వయొలిన్, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

298 మీ (1060 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సుగంధసంగీత్ మ॥2-00ఎల్, రాయన్-క్లారినెట్ 2-10ఉర్దూలో వార్తలు, 2-50 సుగంధసంగీత్, రా॥ 8-00 సుబద్ధసంగీతం, 8-15 రేడియోన్యూస్‌రీల్, 9-00 చిత్రపటసీ, 9-15 ఉర్దూలోవార్తలు, 10-30 జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం . మంగళగానం 6-40 ఆంగ్లంలో వార్తలు, 7-00 వాద్య సంగీతం, 8-45 గీతమంజరి 9-45 విద్యాపఠనం, 10-55 ఆంగ్లంలో వార్తలు, 12-00 పెళ్లిశై, 12-15 వాద్య సంగీతం. 1-30 చిత్రగానం, 1-40 వాద్యగోష్ఠి, సా॥ 5-30 కార్మికుల కార్యక్రమం6-00 పిదపు సంగీతం 6 45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు, 9-00 అంగములో వార్తలు 9 15 వాద్య సంగీత్. 9-25 ఈ మాసపు పాట, 10-30 యూనివర్శిటీ, 11-00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-55 వందేమాతరం.మంగళధ్వని 7-00 తెలుగులో వార్తలు,7-15 సంగీతమంజరి, 7-30మద్రాసువలె, 8-15ఆంగ్లంలో వార్తలు, మ॥ 1-30 అంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 అంగ్లంలో వార్తలు, 6-05 మద్రాసువలె, 6-30 మహిళామండలి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి 7-45 చిత్రగానం, 8-15 రేడియో న్యూస్‌రీల్, 9-00 అంగ్లంలో వార్తలు, 9-15 ఢిల్లీ నుంచి రిలే, 10-

క్రీడాభిరామం

ఇండియాలో ఆస్ట్రేలియా జట్టు పర్యటనలో కోత

మూడు టెస్టు పోటీలు మాత్రమే ఆడాలని అఖిలభారత క్రీడామండలి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15—

ఇండియాలో ఆస్ట్రేలియా జట్టు పర్యటన కార్యక్రమాన్ని తగ్గించాలని అఖిల భారత క్రీడామండలి సూచించింది. ఈ సూచన ప్రకారం ఆస్ట్రేలియా జట్టులో మూడు టెస్టులను మాత్రమే ఆడవలసి వుంటుంది.

నిన్న సాయంత్రం ఇక్కడ ఉన్నత స్థాయి కమిటీతో సమావేశంజరిపిన మండలి ఆస్ట్రేలియా సంఘం పర్యటనకు వ్యయమయే విదేశీమారక ద్రవ్యాన్ని 40 వేల నుంచి 32.250 పౌన్లకు తగ్గించాలనికూడా సిఫార్సు చేసింది.

దీనిప్రకారం ఒక్కొక్క టెస్ట్‌మ్యాచికి 7 500 ఒక్కొక్క నాదారణ మ్యాచికి 1800 పౌన్లు వ్యయమవుతుంది.

ఒక్కొక్క టెస్టుకు తొమ్మిదివేల పౌన్లు కావాలని ఆస్ట్రేలియన్లు కోరారు.

తూర్పు బెంగాల్ జట్టు మూడు గోల్స్‌ను అలరెండవ భాగంలో పాల్పించింది.

ఎమ్‌డి.ఎఫ్.ఎ. టోర్నమెంట్స్

మధురై, ఏప్రిల్15— ఇక్కడ జరుగుతున్న ఎమ్. డి. ఎఫ్ ఏ. ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో బెంగుళూరుకుచెందిన మద్రాసు ఇంజనీరింగ్ గ్రూప్ జట్టు సికింద్రాబాద్ ఇ. ఎమ్. ఇ. జట్టుపై 1.0 గోల్స్ తేడాతో ఓడించి సెమీ ఫైనల్స్‌కు చేరింది.

తమకు విజయం చేకూర్చిన గోల్స్‌ను ఎమ్. ఇ. జి. జట్టులోని మహిళామని అలరెండవ భాగంలో చేశాడు.

కలకత్తా హాకీ లీగ్ పోటీలలో తూర్పుబెంగాల్ విజయం

కలకత్తా, ఏప్రిల్ 15 — కలకత్తా హాకీలీగ్ పోటీలో తూర్పు బెంగాల్ జట్టు అలెగ్జాండర్ రేపుటిడ్ జట్టును 3.0 గోల్స్‌తో ఓడించింది.

మరొకమ్యాచ్‌లో మోహన్ బగన్‌జట్టు మహమ్మద్ స్పోర్టింగ్ జట్టును 1.0 గోల్స్‌తో ఓడించింది.

సంపూర్ణమైన గిరిజన రాష్ట్ర నిర్మాణం

అస్సాంలో పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టి ఉద్యమంలో కొత్త ఘట్టం

షిల్లాంగ్, ఏప్రిల్ 15— గిరిజన రాష్ట్రానికై పీపుల్స్ డెమొక్రాటిక్‌పార్టి తన ఆందోళనోద్యమంలో ద్వితీయ ఘట్టాన్ని నిన్న ఉదయం ప్రారంభించింది. అస్సాంలోని కొండప్రాంతాలతో పూర్తి హోదాగల రాష్ట్రాన్ని నిర్మించాలని కోరుతూ రాజభవన్‌ముందు ముగ్గురు గిరిజన నాయకులు కాలనిర్బంధం లేకుండా, 22 మంది వాస్తవంటిగు 21 గంటల నిరాహారదీక్షకు ఉపక్రమించారు.

ఈ పార్టి ప్రారంభించిన ఉద్యమంలోతొలి ఘట్టం ఏప్రిల్ ఎనిమిదవతేదీన ముగిసింది. ఆ రోజున 17 మంది వలంటీర్లు రాజభవన్ ముందు 12 గంటలపాటు నిరాహారదీక్ష జరిపారు.

ప్రస్తుతి సందర్భంగా అఖిలపక్ష గిరిజన నాయకుల సభ నుంచి టీలోయిస్ లేదా బహిష్కృతులైన సభ్యులలో పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టి ఏర్పాటైంది.

ప్రత్యేక విదర్భ రాష్ట్రం

యోత్మల్‌లో జరిగిన సభలో పలువురి కోరిక

యోత్మల్, ఏప్రిల్ 15— గత రాత్రి ఇక్కడ అకాల్ మైదానంలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రత్యేక విదర్భ వినాదం వినిపించింది.

ప్రత్యేక రాష్ట్రం కోరికను బలపరచే వారుఏర్పాటుచేసినట్లూ సమావేశంముగింపు సందర్భంగా జరిగిన ఈ సభలో పార్లమెంటు సభ్యులు శ్రీ కౌసిక్, ఈనాడు

(మిగతా 8 వ కాలంలో)

కబడీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం 20వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు విజయవాడలోని గవర్నరుపేట, మునిసిపల్ హైస్కూలులో జరుగనున్నది. సభ్యులందరు హాజరు కావలసినదిగా కన్వీనరు శ్రీ కె. రామరాజు కోరుతున్నారు.

అమెచ్యూర్ అథ్లెటిక్ అసోసియేషన్ పునరుద్ధరణ

తెనాలి, ఏప్రిల్ 15— ఆంధ్ర రీజనల్ అమెచ్యూర్ అథ్లెటిక్ అసోసియేషన్‌ను పునరుద్ధరించడానికి అథ్లెటిక్స్‌లో ఆసక్తిగల ఆంధ్రప్రాంతం ప్రజల సమావేశం 20 వ తేదీన విజయవాడ, గవర్నరుపేట, మునిసిపల్ హైస్కూలులో జరుగనున్నది.

మొన్న ఢిల్లీలో జరిగిన ఒక ఉత్సవంలో శ్రీ రాజేశ్వరదయాళ్‌కు రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ "పద్మ విభూషణ్" అవార్డును బహూకరిస్తున్న దృశ్యం

"తెలంగాణా ఆందోళనకు బాధ్యత ప్రభుత్వానిదే"

వాణిజ్య ప్రముఖుడు రాజా పన్నాలాల్ వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 15—

ఉభయప్రాంతాల మధ్య ఉమ్మడి సంస్కృతి, భాష వున్నప్పటికి తెలంగాణా ప్రజలు కోపోద్రిక్తులు కావడానికి కారణం ప్రభుత్వం అనుసరించిన ఉదాసీన వైఖరే అని వాణిజ్య ప్రముఖులు రాజా పన్నాలాల్ పిట్టి నే డొక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చేతానికి ప్రయోజనకరం కాక పోవచ్చునని అయితె, తెలంగాణా ప్రజల భావాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొనలేదని అయన విమర్శించారు.

దాని ఫలితం ఇప్పుడు అందరు చూస్తున్నారని ఆయన అన్నారు

ప్రతిరోజు ప్రభుత్వ ఆస్తికి విశేషనష్టం వాటిల్లుతున్నదని, హింసాయుత చర్యలను విరమించే ప్రయత్నాలవలన అంతగా ప్రయోజనం కనిపించడం లేదని అయన అన్నారు.

ఈ పరిణామాలను అరికట్టడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేయాలని, సమావేశానికిఆందోళన ఉద్యమంనిర్వహించేవారిని కేంద్రప్రభుత్వం ప్రతినిధులను కూడా ఆహ్వానించాలని అయన సూచించారు. అట్టి సమావేశంమాత్రమే ప్రస్తుత పరిస్థితిలో పరిష్కారమార్గం కనుగొనగలదని అయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు చర్యలు

గైకొనాలని ప్రధానికి శ్రీ లచ్చన్న సూచన

బలప్రయోగంలో ఆందోళనను అణచివేస్తే రాష్ట్రంలో కాంగ్రెసు రుడిచిపెట్టుకు పోగలదని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15—

శాంతియుతంగా ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు సత్వరం చర్యలు గైకొనాలని ఆంధ్ర స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గొతు లచ్చన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కోరారు.

శ్రీ గొతు లచ్చన్న ప్రధాని ఇందిరాగాంధితో నిన్న చర్చలు జరిపారు. తెలంగాణా ఆందోళన చరమ స్థాయికి చేరిందని, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఇవ్వకుండా ప్రజలను సంతృప్తిపరచడం సాధ్యపడదని శ్రీ లచ్చన్న ప్రధానికి స్పష్టపరచారని తెలుస్తున్నది.

తీవ్రమైన బలప్రయోగంతో ఆందోళన ఉద్యమాన్ని అణచివేసిన పక్షంలో వల్లే ఎన్నికలలో తెలంగాణాలోను, ఆంధ్రలోను కాంగ్రెసు ఓటమి తప్పదని శ్రీ లచ్చన్న ప్రధానికి వివరించినట్లు తెలుస్తున్నది.

ప్రజల వాస్తవ భావాలను తెలుసుకొనడానికిప్రధాని,ఉపప్రధానిలేదా కేంద్రహోం మంత్రి శ్రీ వై. బి చవాన్ రాష్ట్రాన్ని సందర్శించాలని శ్రీ లచ్చన్న కోరారు.

ఈ సూచనను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తిరస్కరించినట్టు తెలుస్తున్నది. ఈ చర్యవలన హెచ్చుగా ప్రమాదాలు జరుగగలవని ప్రధాని వ్యాఖ్యానించినట్లు తెలుస్తున్నది. తిరిగి సంప్రతింపులకు తనను ప్రధాని ఆహ్వానించగలదనని చెప్పినట్టు శ్రీ లచ్చన్న అన్నారు.

ప్రధాని ప్రకటన

శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 15— రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాలని చిత్తశుద్ధితో కృషిచేస్తున్న వారికి ప్రధాని ప్రకటన సహాయపడలేదని కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ అన్నారు.

విశ్వాసానికి సంబంధించిన సంక్షోభం ప్రస్తుతం తెలంగాణాలో కానవస్తున్నదని. అందుచేత ప్రజల కోర్కెల విషయంలో కనీసం కొన్నింటిని ఆమోదించిపుండవలసిందని అయన అన్నారు.

తెలంగాణా సమస్యపై శ్రీయుతులు సంజీవరెడ్డి, కె. బ్రహ్మానందరెడ్డి, కె. వి. రంగారెడ్డి, జె. చొక్కారావు సమావేశం జరగాలని అయన సూచించారు.

పిడుగుపడి ముగ్గురి మరణం

తిరువేంద్రంవద్ద దుర్ఘటన

తిరువేంద్రం, ఏప్రిల్ 15— ఇక్కడ కన్యాకుమారి ప్రాంతంలో నిన్న సాయంత్రం పిడుగుపడి ఒక బాలుడు, ఇద్దరు బాలికలు మృతిచెందారు.

ఈ సందర్భంగా తీవ్ర గాయాలకు లోనైన ఇద్దరు బాలికలను స్థానికమహిళలు, బాలల అస్పత్రిలో చేర్చారు.

పిడుగుపడిన సమయంలో ఈ అయిదుగురు ఒక ఇళ్ళకద్ద ఆడుకుంటున్నారు.

విపణివీధి

విజయవాడ, ఏప్రిల్ 15—

బులియన్ మార్కెట్

నెంటి 1 కిలోగ్రాము	480.00
10 గ్రాములు	4.80

కొబ్బరిరాయలు (1000)

విజయవాడలో	360.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్లు	75 కి.గ్రా.	47.00
నెంబర్లు		—

బియ్యం (పాతవి)

అక్కుపట్లు	100 కి. గ్రా	105.00
నెంబర్లు		117.00

అపరాలు

కందులు	78.00
మినుములు	100.00
పెసలు	104.00
శనగలు	85.00
వేరుశనగకాయ	—
వేరుశనగపప్పు	—
వేరుశనగ నూనె	991.50

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 15—
(ఓపెనింగ్)

వేరుశనగపప్పు	142.00
వేరుశనగ నూనె	985.00
వేరుశనగ పిండి	41.00
అముదం నూనె	265.00

(శివ కాలం తరువాయి)

సభ్యులు శ్రీ జగన్నాథరావు ఘోడే, అనంద రావు కలంబొ ప్రభృతులు ప్రసంగించారు.

బిరు మహారాష్ట్ర ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం, రాజకీయ అన్యాయాల కారణంగా విదర్భను ప్రత్యేక రాష్ట్రప్రతిపత్తి ఇవ్వాలని వక్తలు కోరారు.

మద్రాస్‌లో హాంగ్‌కాంగ్!
మద్రాసు జెమినీ స్టూడియోలోనే హాంగ్‌కాంగ్ నగరంలోని వీధులు, భవనాలు, హోటళ్లు, సినిమాధియేటర్లు నిర్మించి, హాలీవుడ్ స్థాయిలో తీసిన మహత్తర గూఢచారి కథా చిత్రం
N.N. నిప్పో సమర్పించు
జైత్ర వారి షత్రంజ్
హాంబీ

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao.